

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 19 ఫిబ్రవరి 2026




## జాతర సమీపిస్తున్నా.. రహదారి మరమ్మతులు

# పట్టవా..!

### ఎంఎల్ఏ సారూ.. కాస్త దృష్టి పెట్టండి..



**గూడూరు, మేజర్‌న్యూస్**

డివిజన్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పోలేరమ్మ జాతర సమీపిస్తున్నా మండల ప్రధాన రహదారి మరమ్మతులపై ఆర్అండ్‌బి అధికారులు దృష్టి పెట్టక పోవడంపై ఆందోళన నెలకొంది. మార్చి10వ తేది నుంచి 13వ తేది వరకు పోలేరమ్మ జాతర నిర్వహిస్తారు. చిల్లకూరు మండలం తూర్పుకనుపూరు గ్రామంలో పోలేరమ్మ జాతర ప్రతి ఏడాది ఉగాది ముందు వారంలో నిర్వహిస్తారు. ఈ జాతర జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. పోలేరమ్మ తోపాటు అక్కడే వెలసి ఉన్న ముత్యాలమ్మ దేవస్థానం వద్ద సంబరాలు అంత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దీంతో అనాధిగా ఈ గ్రామంలో నిర్వహించే జాతరకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రభుత్వంచే నిర్ణయించేందుకు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ కృషి చేస్తున్నారు. దీంతో జాతర గ్రామానికి వెళ్లే రహదారులపై ఆర్అండ్‌బి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది.

తూర్పుకనుపూరు గ్రామానికి వెళ్లేందుకు ఉన్న ప్రధాన మార్గాలన్నీ నిర్మాణంలో ఉన్న సాగరమాల, భారతమాల జాతీయ రహదారుల వాహనాల కారణంగా ధ్వంసం అయ్యాయి. ఈ రహదారిపై ప్రయాణం అంటే వాహనదారులు బయపడి పోతున్నారు. 16వ నంబర్ జాతీయ రహదారి వరగలి రహదారిలో నాంచారంపూట నుంచి తూర్పుకనుపూరు వరకు రహదారి పూర్తిగా ధ్వంసంమైంది. అదే విధంగా కర్లపూడి-బల్లవోలు, సిద్దవరం-తూర్పుకనుపూరు రహదారులు వాహన రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రహదారులపై కొన్ని సంవత్సరాలుగా కనీస మరమ్మతులు లేక పోగా ఇటీవల నూతన జాతీయ రహదారుల నిర్మిణం కారణంగా ప్రమాద కరంగా మారాయి. ఈ రహదారిని మరమ్మతులు చేసినా జాతీయ రహదారుల నిర్మాణానికి తిరగుతున్న భారీ వాహనా ల కారణంగా దెబ్బతినే ప్రమాదం ఉండడంతో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మండల ప్రధాన రహదారితోపాటు కోట మండలం నుంచి వచ్చే రహదారిని మరమ్మతులు చేయించేందుకు ఎంఎల్ఏ దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు. ఇప్పటి నుంచి పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటే మినహా జాతర నాటికి పూర్తి కావని పేర్కొంటున్నారు.

## కలెక్టర్ సారూ..నీటి సమస్యని పరిష్కరించండి




5 లో


నీటి సమస్యతో అవస్థలు పడుతున్న నేర్నపల్లి గ్రామస్తులు..
రోడ్డుపై నిరసన తెలుపుతున్న గ్రామస్తులు..
జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్




5 లో


## పుష్ప తరహాలో తీరంలో కర్రతుమ్మ కలప

# స్మగ్లింగ్

30 లక్షల పంచాయితీ సంపద లూటీకి పావులు..?
అక్రమార్కుల దందాకు అధికారులు సహకారం..?

### యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేయలేదని

## సచివాలయ ఉద్యోగులకు

# జీతం కట్




4 లో


- సర్వేలో మూడో స్థానంలో ఉన్న రొంపిచెర్ల మండలం
- సర్వే చేయని సిబ్బందికి జీతాలు నిలిపివేయాలని ఎంపీడీవో ఆదేశాలు


## హార్దిక శుభాకాంక్షలు




ఎంతో మంది విద్యార్థులను న్యాయవాదులుగా, జడ్జీలుగా తీర్చిదిద్ది బంగారు భవిష్యత్తును అందించి న్యాయ విద్యా రంగంలో విశిష్ట సేవలందించినందుకు గాను గ్లోబల్ రీసెర్చ్ కాన్ఫరెన్స్ ఫోరం మరియు అంతర్జాతీయ అకాడమిక్ భాగస్వామ్యం తో ఇండో థాయ్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు-2026 థాయ్‌లాండ్‌లో అందుకున్న శుభసందర్భంగా డా॥ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్

**డా॥ ఆర్. తిప్పారెడ్డి, B.Sc., B.L; L.L.M., Ph.D., గారికి**

మా హార్ధిక శుభాకాంక్షలు.

వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ...

Best Compliments from

STAFF - STUDENTS & WELL WISHERS

**Dr. AMBEDKAR GLOBAL LAW INSTITUTE**

K.K.Cheruvu, Renigunta Road, TIRUPATI - 517 501

# ప్రభుత్వ భూమి కబ్జా చేసిన అధికార పార్టీ యువ నాయకుడు..

**- బడా నాయకుల పేర్లు చెప్పి పబ్బం గడుపు కొంటున్న ఆక్రమణ దారుడు**

**- చోద్యం చూస్తున్న అధికారులు**





**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** భూములు రెట్లుకు రెక్కలు రావడంతో అధికార పార్టీని అడ్డం పెట్టుకొని బడా నాయకుల పేర్లు చెప్పి పబ్బం గడుపు కొంటూ కోటి రూపాయల విలువ కలిగిన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా పాత ఇనుప సామానుల కొనుగోలు వ్యాపారానికి సరిపోయె ఒక ఎకరా భూమిని స్వాధీనం చేసుకుని మూడు పువ్వులు ఆరు కాయలు దర్జాగా ఉంటున్న తెలుగు దేశం పార్టీకి చెందిన దొరవారి సత్రం మండలం తనియాలి పంచాయితీకి చెందిన ఓ యువ నాయకుడు ' బూ బోగాతం వెలుగు లోకి తీసుకు వస్తున్న నేటి దిన పత్రిక సూర్య ఇదం తా ఎక్కడో కాదు. సుమీ తిరుపతి జిల్లా సూళ్లూ రుపేట మండలం ,కోట పోలూరు పంచాయితీ పరిధిలోని జాతీయ రహదారి ప్రక్కన నాదెండ్ల వారి కండ్రిగ సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న సర్వేనెం 32 లో 1.43 సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిలో గత ప్రభుత్వం హయాంలో జగనన్న లే అవుట్ వెసి పేదలకు ఇచ్చిన భూమి' ఈ ఖాలీగా ఉన్న భూమి పై అధికార పార్టీకి చెందిన యువ నాయకుడు కన్ను పడింది. ఇంకెందుకు ఆలస్యం పార్టీ మందే ' నాదీ సామాజిక వర్గమే చూసుకుందాం. అనుకున్నాడు అంతే అంతా నా ఇష్టం అనుకొని స్వాధీనం చేసుకున్నారు. ఇంత జరుగు తున్న అధి కారులు కన్నెత్తి చూడ క పోవడం వెనక దాగి ఉన్న రహస్యం' ఎంటో చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన కొంత మంది అధికారులకు సమాచారం అందించా రు. కాని ప్రయోజనం లేదు. పేదవాడికి జానడు ఇంటి స్థలం కోసం అర్జీలు పెట్టి కోవాలి . తరువాత ప్రభుత్వం కనుకరిస్తే ప్రజా నాయకుల చేతుల మీదుగా పట్టాలు పంపిణి చేయాలి. కాని అధికార పార్టీ కి చెందిన వారికి మాత్రం అవ వ ర్థిచవు కాళీ స్థలం కనిపిస్తే మాత్రం కబ్జా చేయాల్సిందే. ఎక్కడో దొరవారి సత్రం మండలానికి చెందిన వ్యక్తి సూళ్లూరు పేట మండలంలో కోట్లు రూపాయలు విలువ చేసే భూమిని స్వాధీనం చేసుకున్న పట్టించు కునే నాథుడే లేడు అన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. ' ఈ విషయం పై కోట పోలూరు వి ఆర్ ఓ ని వివరణ కోరగా ఆ విషయం మా దృష్టికి వచ్చిందని సర్వేరు ద్వార సర్వే చేపించి ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని విడుదల చేపిస్తామని తెలిపారు.

## శ్రీకాళహస్తి మహాశివరాత్రి ఉత్సవాలలో స్కాట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయం

**- దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వాయులింగ క్షేత్రమైన శ్రీకాళహస్తీ శ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కి చెందిన 220 మంది రోవర్లు, రేంజర్లు, స్కౌట్స్, గైడ్స్ సేవలందించారు. శివరాత్రి రోజున ఆలయంలోని క్యూ లైన్లలో భక్తులకు తగునీరు, మజ్జిగ, బిస్కెట్లు అందించి, రద్దీని క్రమబద్ధీకరించేందుకు సహకరించారు. స్వామి, అమ్మవార్ల రథోత్సవం, తెప్పోత్సవం, కళ్యాణోత్సవాలలో తమ వంతు సేవలందించారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవంలో పాల్గొన్న రేంజర్లు, రోవర్లు, స్కౌట్స్, గైడ్లను శ్రీకాళహస్తీశ్వరాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ కలసి మాట్లాడారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన వేలాది మంది భక్తులకు విశేషమైన సేవలు అందించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమం జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు పర్యవేక్షణలో ఇంచార్జి కార్యదర్శి విజయకుమార్, స్కౌట్ మాస్టర్లు మహేంద్ర, అజారుద్దీన్, విద్యాసాగర్, సుబ్రహ్మణ్యం, ధనుష్, మణికంఠ, గైడ్ కెప్టెన్లు, జ్యోతిర్మయి, సరిత, నిర్మల, రేంజర్, రోవర్ లీడర్లు నాయకత్వం వహించారు.

## బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ పై అవగాహన



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలోని శ్రీరామాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లత ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిషన్ వాత్సల్య చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శివశంకర్ హాజరై బాల్య వివాహాల వలన జరిగే నష్టాలు,బాలల హక్కులు, టీనేజ్ ప్రెగ్నెన్సీ, పౌష్టిక ఆహారం, ఆరోగ్యం, పిల్లల చట్టాలు మరియు సమాజంలో జరిగే అఘాయిత్యాలను ఎలా ఎదుర్కోవాలి అనే వాటి గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, పాఠశాల సిబ్బంది చేత బాల్య వివాహ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయికి వ్యవసాయ సాంకేతికలు చేరాలి

**- ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయంలో రైతులకు ఉపయోగపడే సాంకేతికతలు పరిశీలించిన ఎంపీ గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** తిరుపతి లోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంను తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న వివిధ వ్యవసాయ పరిశోధనలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి, రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలపై అధికారులు మరియు శాస్త్రవేత్తలు ఎంపీకి సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా ఆర్గానిక్ ఫార్మింగ్‌కు ఉపయోగపడే బయో పెస్టిసైడ్స్ అభివృద్ధి, వాటి తయారీ విధానం, పంటలపై వాటి ప్రభావం, ఖర్చు తగ్గింపు మరియు పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర గురించి విశదీకరించారు. రసాయన ఎరువులు, కీటకనాశక మందుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గించడంలో ఈ బయో పెస్టిసైడ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. సహజసిద్ధమైన సూక్ష్మజీవులు మరియు వృక్షసారం ఆధారంగా తయారయ్యే ఈ ఉత్పత్తులు మట్టిసారాన్ని కాపాడుతూ, రైతులకు ఆరోగ్యకరమైన మరియు నిలకడైన వ్యవసాయ పద్ధతిని అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి కోసం పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేస్తున్న సాంకేతికతలను గ్రామస్థాయికి చేరవేయడం అత్యంత అవసరమని అన్నారు. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, బయో పెస్టిసైడ్స్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వం మరియు విశ్వవిద్యాలయం సమన్వయంతో రైతులకు మద్దతు అందిస్తే ఆర్గానిక్ వ్యవసాయం విస్తృతంగా ప్రాచుర్యం పొందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## మెకానిక్ సిబ్బందికి ఓఈఎం శిక్షకులచే శిక్షణ..



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** బుధవారం తిరుపతి జిల్లాలో ఏపీఎస్ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) మార్గదర్శకత్వంలో అశోక్ లేలాండ్ వాహనాల పనితీరు,మెరుగుదల చర్యలపై అశోక్ లేలాండ్ ప్రతినిధి వడివేలు ప్రతినిధి కాళీ కుమార్, తిరుపతి జిల్లా డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ టి.బాలాజీ ఆధ్వర్యంలో మెకానికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని 10 డిపోల నుంచి సాంకేతిక మరమ్మతుల నిర్వహణ సిబ్బంది అలాగే పర్యవేక్షణ సహాయకులు పాల్గొని నిర్వహణ విధానాలు అదేవిధంగా వాటి పనితీరు, విధానాలు అంశాలపై చర్చించి నేర్చుకోవడం జరిగింది.

## విద్యార్థులపై ఆర్ఎస్ఎస్ దాడులు దారుణం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఆంధ్ర యూనివర్సిటీలో విద్యార్థులపై బయట వ్యక్తులైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) గుండాల దాడులు చేయడం దారుణమని వామపక్ష విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బుధవారం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర వర్సిటీలో ఆర్ఎస్ఎస్ నాయకులు యూనివర్సిటీలోకి అనధికారికంగా ప్రవేశించి మైనారిటీ విద్యార్థులను బెదిరించేలా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతూ, వింత శబ్దాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. విద్యార్థులు ప్రశ్నించగా, వారిపై భౌతిక దాడులకు దిగిన ఆర్ఎస్ఎస్ గుండాలను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం సిగ్గుచేటని, ఇలాంటి చర్యల వల్ల దేశ అభివృద్ధి తీవ్రంగా కుంటుపడుతోందని అన్నారు. ఇటువంటి మతోన్మాద శక్తులను విద్యార్థులందరూ ఐక్యంగా ఎదుర్కొని, లౌకిక రాజ్యాన్ని బలోపేతం చేసేలా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షురాలు పవిత్ర, ఏఐఎస్ఎఫ్ నాయకుడు వెంకటేష్, ఎన్ఎల్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు సుందర్రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, నరసన్న, యూనివర్సిటీ నాయకులు షేక్షా, మహేష్ బాబు, మధు, మేఘన, వనిత, నవ్యశ్రీ, సవంతి పాల్గొన్నారు.





## చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**-ఎమ్మెల్యే థామస్**

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లాలోని చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అసెంబ్లీలో డిమాండ్ చేశారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చెందిన చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించారు. చెరుకు పంట సాగు ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఎరువులు, కార్మిక వ్యయాలు, రవాణా ఖర్చులు అధికమవడంతో రైతులు తీవ్ర ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారని తెలిపారు. కానీ రైతులకు అందుతున్న ధర మాత్రం ఖర్చులకు సరిపోని స్థాయిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరుకు రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే చెరుకు పంటకు సరైన గిట్టుబాటు ధర ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే చెరుకు రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, వారికి ఆర్థిక భరోసా కల్పించాలని సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. చెరుకు రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## అగస్త్యేశ్వర స్వామిని దర్శించుకున్న మధుసూదన్ నాయుడు





**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధి లోని నెక్కుంది గ్రామపంచాయతీ కొండపై వెలసిన అగస్త్యేశ్వర స్వామిని టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ నాయుడు, మధుసూదన్ రాయల్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగస్త్యేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ,నియోజకవర్గంలోని ప్రజలందరికి ఉండాలని, ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవించాలని స్వామివారిని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీఆర్వోలకు పని భారం, పని ఒత్తిడి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రస్తుతం వీఆర్వోలు ఎదుర్కొంటున్న సమస్యలు పని భారం. పని ఒత్తిడి. వీఆర్వో కు రెవెన్యూ పనిలే కాకుండా మిగిలిన డిపార్ట్మెంట్ పనులు అప్పుడెప్పుడం పని చేస్తూ ఉన్నా కూడా టార్గెట్లు ఇవ్వడం, వీఆర్వోలకు ఉన్న సమస్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. ఇందులో భాగంగానే మొదటి అడుగుగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తిరుపతి అర్బన్ మండలం నందు భోజన విరామ సమయంలో వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుడ తిరుపతి డివిజన్ అధ్యక్షులు చంగల్ రాయలు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి తిరుపతి అర్బన్ తాసిల్దారు కార్యాలయం నందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ మండల ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం ,జనరల్ సెక్రటరీ మురళి. జస్వంత్, నాగజ్యోతి రేవతి యాసిన్, గీర్వాణి , వీఆర్ఏలు పాల్గొనడం జరిగినది.

## ఉచిత పూజ సామగ్రి పంపిణీ -శంకర్ యాదవ్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కపిల తీర్థం ఆలయం వద్ద బుధవారంఉచిత పూజా సామాగ్రి అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు శంకర యాదవ్ ఆధ్వర్యంలో 201 పూజా సామాగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని శివయ్య ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజా, శీను, చైతు, మధు, పవన్, ముని, జీవన్ పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మయూరి ఘన సత్కారం

**గూడూరు, మేజర్‌న్యూస్:** డైమండ్ వరల్డ్ రికార్డ్ అవార్డ్ గ్రహీత డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్‌ను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు. ఎఎఆర్ రోటరీ భవనంలో నిర్వహించిన సమావేశం లో డాక్టర్ బండి శ్యామ సుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్ )కు డైమండ్ వరల్డ్ రికార్డ్ అవార్డ్ వచ్చిన సందర్భంగా సన్మానించారు.




రోటరీ అధ్య క్షులు వి వెంకటేశ్వర్లు రెడ్డి, సెక్రెటరీ మల్లు విజయకుమార్ రెడ్డి, పిడిజి మునిగిరీష్, పాస్ట్ రోట రీ అసిస్టంట్ గవర్నర్ దశరథరామిరెడ్డి, సీనియర్ రొటేరియన్స్ యస్వి నాగేంద్ర ప్రసాద్, పివి కృష్ణయ్య, ప్రెసిడెంట్ ఎలక్ట్ తిరుమూరు సురేష్ రెడ్డి, రోటరీ మిత్రులు మయూరి శ్యామ్ యాదవ్ ని ఘనంగా సన్మానించారు.

## బిజెపి కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా విపాక్షి నవీన్ రెడ్డి





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు విరుపాక్షి నవీన్ రెడ్డిని బిజెపి కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుధవారం నియమించారు. ఈ మేరకు ఆయనకు ఉత్తర్వులను అందజేశారు. కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన విరుపాక్షి నవీన్ రెడ్డిని పలువురు బిజెపి నాయకులు, కూటమి నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తామని తెలిపారు. నాపై నమ్మకంతో జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పదవిని ఇచ్చిన పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులకు అందే విధంగా పనిచేస్తామని తెలిపారు. జిల్లాలో పార్టీ నాయకులు కలుపుకొని పార్టీ బలోపేతానికి పని చేస్తామని చెప్పారు.

## అబాకస్ పోటీల్లో గీతాంజలి పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** విద్యార్థులను అభి నందించిన పాఠశాల డైరెక్టర్ నెల్లూరు మాధవి అబాకస్ పోటీల్లో రామచంద్రాపురం గీతాంజలి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ బహుమతులు కవచనం చేసుకున్నారని పాఠశాల డైరెక్టర్ నెల్లూరు మాధవి అన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ స్టార్ లెవెల్ విక్రాంత్ ప్రథమ బహుమతి చాతుర్య ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారవారిని ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయులు అభినందించారు.

## కిషన్ మోర్చా జిల్లా కార్య నిర్వహణ సభ్యులుగా నరేష్ నాయుడు



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన నరేష్ నాయుడు కు ప్రమోషన్ లభించింది. జిల్లా కిషన్ మోర్చా కమిటీలో కార్యనిర్వహన సభ్యులుగా ఆయనను నియమించారు. ఈ మేరకు జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు నాగరాజు ప్రకటన చేశారు. ఎన్నికైన నరేష్ నాయుడు ను స్థానిక బిజెపి టిడిపి టిడిపి జనసేన పార్టీ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుపతి జిల్లాలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.

# తిరుపతి కొత్త బస్టాండ్ పనులు త్వరగా చేపట్టండి

**: అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆరణి**



తిరుపతి, మేజర్‌న్యూస్: సెంట్రల్ బస్టాండ్ స్థానంలో నూతనంగా ప్రతిపాదించిన ఇంట్రా మోడల్ బస్సు టర్మినల్ నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలని అసెంబ్లీలో బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం ఉన్న బస్టాండ్ పాతది కావడంతో పెచ్చులు ఊడి పడుతున్నాయని ఆయన సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ ప్రాంతాల నుంచి బస్టాండ్‌కు వచ్చే భక్తులకు ఇబ్బందులు ప్రస్తుతం ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. 2018లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఆయన గుర్తు చేశారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు బస్టాండ్ నిర్మాణాన్ని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. నేషనల్ హైవేస్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ఈపీసీ విధానంలో పదమూడు ఎకరాల్లో నిర్మించాలని డిజైన్లు సిద్ధం చేసిందని ఆయన తెలిపారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్చించి పనులకు త్వరగా శంకుస్థాపన చేయాలని ఆయన కోరారు. ఐదు వందల కోట్లతో పుణ్య క్షేత్రమైన తిరుపతి కి రోజుకు లక్షన్నర మంది యాత్రికులు వచ్చినా తట్టుకునేలా ఆధునిక హంగులతో నూతన బస్టాండ్ ఏర్పాటు ఎంతో అవసరమని ఆయన చెప్పారు. కావున ప్రభుత్వం వెంటనే నూతన బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. డిప్యూటీ స్పీకర్ బస్టాండ్ నిర్మాణానికి ఐదు వందల కోట్లా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేయగా ఆ సంఖ్య నిజమేనని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## వ్యవసాయ సాంకేతికత గ్రామీణ స్థాయికి చేరాలి : ఎంపీ గురుమూర్తి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వ్యవసాయ సాంకేతికతలో గ్రామీణ స్థాయికి విస్తరించినప్పుడే రైతులో చైతన్యం కలిగి సులభతరంగా వ్యవసాయం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎంపీ మద్దిల గురుమూర్తి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఆయన సందర్శించారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న వివిధ వ్యవసాయ పరిశోధనలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి, రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలపై అధికారులు శాస్త్రవేత్తలు ఎంపీకి సమగ్రంగా వివరించారు. ఇందులో ప్రధానంగా ఆర్గానిక్ ఫార్మింగ్‌కు ఉపయోగపడే బయో పెస్టిసైడ్స్ అభివృద్ధి, వాటి తయారీ విధానం, పంటలపై వాటి ప్రభావం, ఖర్చు తగ్గింపు, పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర గురించి విశదీకరించారు. రసాయన ఎరువులు, కీటకనాశక మందుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గించడంలో ఈ బయో పెస్టిసైడ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. సహజసిద్ధమైన సూక్ష్మజీవులు వృక్షసారం ఆధారంగా తయారయ్యే ఈ ఉత్పత్తులు మట్టిసారాన్ని కాపాడుతూ, రైతులకు ఆరోగ్యకరమైన, నిలకడైన వ్యవసాయ పద్ధతిని అందిస్తున్నాయని పేర్కొన్నారు. స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి కోసం పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేస్తున్న సాంకేతికతలను గ్రామస్థాయికి చేరవేయడం అత్యంత అవసరమన్నారు. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, బయో పెస్టిసైడ్స్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయం సమన్వయంతో రైతులకు మద్దతు అందిస్తే ఆర్గానిక్ వ్యవసాయం విస్తృతంగా ప్రాచుర్యం పొందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## వలసారెడ్డి వెంకటరెడ్డి కర్మక్రియలలో మోహిత్ రెడ్డి

**చిన్నగొట్టిగల్లు, మేజర్ న్యూస్:** వలసా రెడ్డి వెంకటరెడ్డి కర్మక్రియలకు వైఎస్ఆర్సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, చిన్నగొట్టిగల్లు మండలం, రంగన్నగారి గడ్డకు చెందిన వలసా రెడ్డి వెంకట రెడ్డి సుదీర్ఘకాలంగా కర్ణాటక రాష్ట్రంలోని బన్నరి అమ్మన్ షుగర్స్ లిమిటెడ్ కు వైస్ చైర్మెన్ గా సేవలు అందించారు. ఆయన ఈనెల 6వ తేదీన ఆకస్మికంగా మరణించడంతో దశదిన కర్మక్రియలు బుధవారం రంగన్నగారిగడ్డ గ్రామంలోని ఆయన ఫాం హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వ్యాపార వేత్తలు, రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. అందులో భాగంగా తుడా మాజీ ఛైర్మన్, చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా వెంకటరెడ్డి సమాధిని సందర్శించి, అనంతరం ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.



## రోడ్డు ప్రమాదంలో బ్యాంక్ వాహనం సెక్యూరిటీ గార్డ్ మృతి

**– మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నెల్లూరు నుండి చైన్నై వైపుకు బ్యాంక్‌కు సంబంధించిన వాహనంలో గోల్డ్, నగదు, తీసుకెళ్లుతున్న మినీ వాహనం నడుపుతున్న డ్రైవర్ కునుకు వహిస్తుండంతో లారీ యూనియన్ ఆఫీసు సమీపంలో ఆగి ఉన్న లారీని డీ కొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో ఏటియం, సెక్యూరిటీ గార్డు శరవణన్ సింగ్ మృతి చెందాడు. డ్రైవర్, మరో సెక్యూరిటీ గార్డు లారీలో ఇరుక్కు పోయారు. సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మానాయుడు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంలో ఉన్న ఇద్దర్ని క్రియిన్ సహాయంతో బయటకు తీశారు. ఈ ఇద్దరికి స్వల్ప గాయాలు. వీరిని 108 సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. మృతి చెందిన శరవణన్ ను పోస్టు మార్టం నిమిత్తం మృత దేహన్ని తరిలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిజెపి జిల్లా కార్యశాలను విజయవంతం చేయండి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామాపురం సమీపం లోని ఎస్‌పియం కళ్యాణ మండపంలో జరిగే బిజెపి జిల్లా కారిశాలను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు జనార్దన్ నాయుడు అన్నారు బుధవారం రాయల చెరువు కట్ట సమీపంలోని రాయల మండపంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21 శనివారం జరిగే కార్యశాల కు జిల్లాలోని అందరు చంద్రగిరి నియోజకవర్గ అన్ని మండలాల బిజెపి అధ్యక్షులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. పార్టీ ప్రతిష్టకు తీసుకోవాల్సిన చర్యలు మన ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేష్, బీడీ బాలాజీ , వరప్రసాద్, తేజ వతి, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు హరినాథ్ రెడ్డి , ప్రభాకర్ నాయుడు, శివశంకర్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ను తప్పించబోయి డివైడర్ ను ఢీకొన్న కారు



**– ఇద్దరికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు**

**చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్:** అనంతపురం – చెన్నై హైవే లో రాంగ్ రూట్‌లో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి కారు డివైడర్‌ను ఢీకొన్న సంఘటన చిన్నగొట్టిగల్లు సమీపంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. అన్నమయ్య జిల్లా, రాయచోటి లక్కిరెడ్డి పల్లి కి చెందిన కె.సుబ్బారెడ్డి లక్కిరెడ్డి పల్లి నుండి తిరుపతికి వెళుతుండగా చిన్నగొట్టిగల్లు మండలం సమీపంలో ఎదురుగా చిన్నగొట్టిగల్లు వైపు నుండి ట్రాక్టర్ రాంగ్ రూట్ లో వచ్చింది. ట్రాక్టర్ ను తప్పించబోయిన కారు డివైడర్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కె.సుబ్బారెడ్డి(28), కె.శ్రీనివాసులు కు (45) గాయాలయ్యాయి. స్థానికులు వీరిని చికిత్స నిమిత్తం 108 లో చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పుష్ప తరహాలో తీరంలో కర్రతుమ్మ కలప స్మగ్లింగ్

**రూ.30 లక్షలు పంచాయితీ సంపద లూటీకి పావులు..?**

**అక్రమార్కుల దందాకు అధికారులు సహకారం..!?**





**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం బురదగాలి కుమ్మరిపాలెం పంచాయితీ కేంద్రంగా కర్రతుమ్మ కలప అక్రమ రవాణా గత వారంగా జోరుగా సాగుతోంది. 2000 ఎకరాలకు పైగా భూదానం భూముల్లో విస్తారంగా ఉన్న కర్రతుమ్మ కలపను పుష్ప సినిమా తరహాలో అక్రమంగా నరికి తరలిస్తున్నారు. 30 లక్షలకు పైగా విలువైన పంచాయితీ సంపద అధికారుల సహకారంతోనే విచ్చలవిడిగా లూటీ జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కులు, అధికారులు ఒక్కటై అక్రమంగా కలపను తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లక్షల రూపాయల విలువ గల కలపను ఎల్లలు దాటుతున్నా అధికారులు, స్థానికులు మిన్నుకుండిపోవడం వెనక లక్షల రూపాయలు ముట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అందిన సమాచారం మేరకు మండలంలోని కుమ్మరిపాలెం రెవెన్యూ పరిధిలో 2000 ఎకరాలకు పైగా భూదాన భూముల్లో విస్తారంగా విస్తరించి ఉన్న కర్రతుమ్మ కలపను గుట్టు చప్పుడు కాకుండా గత వారం రోజుల నుండి అక్రమంగా నరికి తరలిస్తున్నారు. దీనిపై వివాదం రేగడంతో పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఏటా లక్షల రూపాయలు విలువైన పంచాయితీ సంపదను తలా పాపం తిలా పిడికెడు చందగా అక్రమార్కులు, స్థానికులు, అధికారులు కుమ్మక్కై పంచుకునే వారని విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం స్థానికంగా రాజకీయ ఆధిపత్యపోరులో పంచాయతీ సంపద అక్రమ రవాణా విషయం స్థానికంగా చిచ్చు రేపింది. దీంతో పంచాయతీ సంపద లూటీపై అధికారులకు ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్ళింది.పంచాయతీ సంపదను కాపాడాల్సిన అధికారుల కళ్ళ ముందే అక్రమార్కులు కలపను తరలించి వెళ్తున్నాపట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు, ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఈ అంశం స్థానిక శాసన సభ్యుల దృష్టికి వెళ్లగా ప్రస్తుతం మండలంలో ఇదే విషయం చర్చనీయాంశమైంది. రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు, స్థానిక నాయకులు కొందరు క్రియాశీలకంగా వ్యవహరించి కర్రతుమ్మ కలపను అక్రమంగా తరలించేందుకు పెద్ద మొత్తంలో ముట్టడంతో అక్రమార్కులకు సహకరిస్తున్నట్లు కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా తరలిపోతున్న లక్షల రూపాయలు విలువైన పంచాయతీ సంపదను కాపాడాలని స్థానికులు, మండల ప్రజలు కోరుతున్నారు.

### అనుమతి లేకుండా ప్రవేశించి, చెట్లు నరకడం చట్ట విరుద్ధం



మండలంలోని కుమ్మరిపాలెం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 254 చెరువు పోరంబోకు భూముల్లో ప్రభుత్వం ముందస్తు అనుమతులు లేకుండా ప్రవేశించి చెట్లునరకడం చట్టవిరుద్ధమని తహసిల్దార్ రామయ్య, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు వేరు వేరు ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీ కొందరు అనుమతులు లేకుండా ప్రవేశించి చెట్లు నరికిన వారిపై చట్టపరమైన చర్యల నిమిత్తం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్న వారు ఇకపై ఆ భూమిలో ఎవరు ప్రవేశించి చెట్లు నరికినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కూడా ప్రకటనలో పేర్కొన్నారు.

# కలెక్టర్ సారూ.. నీటి సమస్యని పరిష్కరించండి

**కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండలం పరిధిలోని నేర్నపల్లిలో తీవ్ర నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు. రోజు ఒక గంట కూడా నీటిని సరఫరా చేయలేకపోతున్నారని మహిళలు మండిపడుతున్నారు. పంచాయితీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ అధికారులకు నీటి సమస్యపై ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు తెలిపారు.గత వారం రోజుల నుండి గ్రామంలో నీటి కొరత ఉండడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంకి గురవుతున్నామని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితులకు వందల, రూపాయలు పెట్టి వాటర్ ట్యాంక్ ద్వారా నీరు పోయించుకుంటున్నామని తెలిపారు. పంచాయితీ అధికారులు పన్నులు మాత్రం ముక్కుపిండి వసులు చేస్తున్నారని,కానీ సమస్యలను పరిష్కరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పంచాయితీ అధికారులు, మండల అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో యం.పి.డిఓ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని నేర్నపల్లి గ్రామస్తులు హెచ్చరించారు.



# మార్చి నెలాఖరు లోపు ప్రకటన బోర్డుల పెండింగ్ పన్నులు చెల్లించండి

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పెండింగ్‌లో ఉన్న ప్రకటన బోర్డుల పన్నులు మార్చి నెలాఖరు లోపు చెల్లించాలని నగరపాలకసంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రకటన సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. ప్రకటన బోర్డుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు, తదితర విషయాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులతో బుధవారం సాయంత్రం కమిషనర్ సమావేశం నిర్వహించారు. నూతన ప్రకటన పన్నుల జీఓ గురించి న విధానాలను వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనుమతులు లేకుండా ఎక్కడపడితే అక్కడ ప్రకటన బోర్డులు ఏర్పాటు చేస్తున్నారనే ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయన్నారు. గతంలో బోర్డులు ఏర్పా టు చేసిన వాటికి ఇప్పటికి పన్నులు చెల్లించడం లేదన్నారు. మార్చి 31లోపు అన్ని పన్నులు చెల్లించకుంటే బోర్డులు తొలగిస్తామన్నారు. కొత్తగా బోర్డులు ఏర్పాటు చేసుకోవాలన్నా తప్పని సరిగా నగరపాలకసంస్థ అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శారదాదేవి, డిసిపి ఖాన్, టిపిఓమధు పాల్గొన్నారు.



# తిరుమలలో పాదరక్షల ట్రాకింగ్ వ్యవస్థకు విశేష స్పందన

**ఆరు నెలల్లో 8.45లక్షలకు పైగా పాదరక్షల సమర్థ నిర్వహణ**

**ఈ నూతన విధానంపై భక్తుల్లో హర్షాతిరేకాలు**

**త్వరలో మరిన్ని ప్రాంతాలకు సేవలు విస్తరణ**



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో భక్తుల సౌకర్యార్థం టీటీడీ అమలు చేస్తున్న కోడ్‌ఆధారిత పాద రక్షల ట్రాకింగ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తూ విశేష ఫలితాలను అందిస్తోంది. ఆధునిక సాంకేతికతతో అమలులోకి వచ్చిన ఈ విధానం ద్వారా భక్తులు తమ పాద రక్షలను సులభంగా డిపాజిట్ చేసి, తిరిగి వేగంగా పొందగలుగుతున్నారు.2025 సెప్టెంబర్ నుండి 2026 ఫిబ్రవరి 15వరకు మొత్తం 8,45,816 పాదరక్షల డిపాజిట్-డెలివరీ లావాదేవీలు ఈవిధానం ద్వారా విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కాలంలో భక్తుల నుంచి స్వీకరించిన 4,24,047 పాదరక్షల్లో, 4,21,769 పాదరక్షలను సురక్షితంగా తిరిగి అందజేయడం జరిగింది. దాదాపు అన్ని కేంద్రాల్లో పాద రక్షల తిరిగి పొందే శాతం అత్యంత అధికంగా నమోదు కావడం ఈ వ్యవస్థ సమర్థతను ప్రతిబింబిస్తోంది.వీటిలో ఏటీజీ హెచ్ కేంద్రంలో మొత్తం 44,714 పాదరక్షలు సేకరించగా, వాటిలో 44,340 పాదరక్షలు భక్తులకు పంపిణీ చేయబడ్డాయి. కృష్ణతేజ సర్కిల్ కేంద్రంలో 56,019 పాద రక్షలు సేకరించగా, 55,428 పాదరక్షలు పంపిణీ అయ్యాయి. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో 55,238 పాదరక్షలు సేకరించబడగా, 54,928 పాద రక్షలు భక్తులకు అందించబడ్డాయి. పీఏసీ-5 కేంద్రంలో అత్యధికంగా 1,38,270 పాదరక్షలు సేకరించగా, వాటిలో 1,37,904 పాదరక్షలు పంపిణీ చేయబడ్డాయి. అదే విధంగా రామ్‌భగీచ విశ్రాంతిగృహం కేంద్రంలో 76,556 పాదరక్షలు సేకరించగా, 76,071 పాద రక్షలు పంపిణీ అయ్యాయి. వైకుంఠం క్యూకాంప్లెక్స్ కేంద్రంలో 53,250 పాద రక్షలు సేకరించబడగా, 53,098 పాద రక్షలు పంపిణీ చేయబడ్డాయి.ప్రత్యేకించి రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో ఈ విధానం భక్తులకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోంది. ఫిబ్రవరి 1 నుండి 15వ తేదీ వరకు కేవలం 15 రోజుల్లోనే 1,35,314 పాద రక్షల లావాదేవీలు జరగడం ద్వారా రద్దీ సమయాల్లోనూ ఈ వ్యవస్థ ఎంత వేగంగా, క్రమబద్ధంగా పని చేస్తోందో స్పష్టమవుతోంది. గతంలో తిరుమలలోని రద్దీ ప్రాంతాల్లో పాద రక్షలు అస్తవ్యస్తంగా పడి ఉండటం, భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆ సమస్యలకు పరిష్కారంగా ప్రత్యేక చొరవ తీసుకుని ఈ విధానానికి శ్రీకారం చుట్టారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ సహకారంతో డిప్యూటీ ఈవో సోమన్నారాయణ ఆధ్వర్యంలో పాద రక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమబద్ధత పెరగడంతో భక్తులకు కలిగే ఇబ్బందులు గణనీయంగా తగ్గాయి. ఈ నూతన విధానంపై భక్తుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో పాద రక్షలు తప్పిపోవడం, గందరగోళం ఏర్పడడం వంటి సమస్యలు తరచుగా ఎదురయ్యేవనీ, నూతన ట్రాకింగ్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత ఆ సమస్యలు దాదాపుగా పూర్తిగా తొలగిపోయాయని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడం, సిబ్బంది సంఖ్యను పెంచడం వంటి చర్యలతో ఈ వ్యవస్థను మరింత విస్తరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. త్వరలో కల్యాణకట్ట, బేడి ఆంజనేయస్వామి ఆలయం, ఏటీసీ సర్కిల్ వద్ద మరో మూడు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.



**తిరుమల నాలుగు మాడ వీధుల్లో పాదరక్షల వాడకం నిశిద్ధం....** తిరుమల శ్రీవారి ఆలయం చుట్టూ ఉండే నాలుగు మాడ వీధుల్లో దాదాపు ప్రతి రోజూ స్వామి వారు విహరిస్తారు. కనుక పాద రక్షలు ధరించడం నిషిద్ధం. కావున భక్తులు తప్పనిసరిగా పాద రక్షల కొరకు టీటీడీ ఏర్పాటు చేసిన ఈ నూతన విధానాన్ని వినియోగించుకోగలరు. ఈ ఆధునిక ట్రాకింగ్ వ్యవస్థ వల్ల తిరుమలలో పరిశుభ్రత మరింత మెరుగుపడటమే కాకుండా, భక్తులకు సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన దర్శన అనుభవం అందించడమే ప్రధాన లక్ష్యంగా టీటీడీ ఈ విధానాన్ని అమలు చేస్తోంది.

## సంగీత నృత్య కళలపై అవగాహన అవసరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సంగీత నృత్య కళలపై అవగాహన అవసరమని డా.కొమందూరి వెంకట కృష్ణ అన్నారు. పద్మావతి మహిళా వర్సిటీలోని సంగీత నృత్య లలిత కళల విభాగంలో బుధవారం సీఎం ఉష ఆక్టివిటీ 29లో భాగంగా వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మనోధర్మ సంగీతం లోని మొదటి భాగమైన రాగాలాపన అందులో తోడి, శంకరాభరణం, బేగడ, కాంభోజి, భైరవి రాగాల గురించి తానం, స్వరకల్పన ఎలా సాధన చేయాలో సాధనా మెళకువలను విద్యార్థులు సునాయాసంగా తెలియజేశారు. డీన్, పీఎం ఉష కోఆర్డినేటర్ సి.వాణి ఇలాంటి వర్క్ షాప్స్ చేపట్టడం వల్ల సంగీతం కఠిన సాధన, గొప్పతనం తెలుసుకునే అవకాశం ఉంటుందని, మరిన్ని ఇలాంటివి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సంగీత విభాగానికి హెచ్ఓడి ఆర్.ఎన్.ఎస్. శైలేశ్వరీ, డాన్స్ ఫ్యాకల్టీ హిమబిందుకు అభినందనలు తెలియజేశారు.

## అంబటి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని మాజీ డిప్యూటీ సీఎం కే నారాయణస్వామి తన అనుచరులతో వెళ్లి పరామర్శించారు. గుంటూరులోని అంబటి మౌనికను మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కృపాలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పుత్తూరు పురందర రెడ్డి, తోకల మురళి రెడ్డి, మరకాల కుప్పం రామయ్య, కోలార్ ప్రకాష్, మధు, గఫూర్, శివాజీ, హేమ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూలకుంటలో గుర్తు తెలియని శవం



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలోని రాయలపేట గ్రామ సమీపములో గల పూల కుంటలో మగ గుర్తుతెలియని శవం గుర్తించినట్లు ఎస్సై మారెప్ప తెలిపారు. సుమారు 30-40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కుడిచేయి కి ఎరుపు దారము కట్టుకొని. ఒంటిపై ఎలాంటి బట్టలు లేకుండా, పూలకుంటలో శవమై ఉండడాన్ని గుర్తించామన్నారు. చెరువు గట్టుపైన ఎరుపు రంగు ఫుల్ షర్ట్, ఎరుపు రంగు ఫుల్ డ్రాయర ఆనవాళు ఉన్నాయన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

## రిటైర్డ్ ఎస్సై సుబ్రహ్మణ్యం పిల్లై మృతికి నివాళులు



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పాతపేట పోలీసు లైన్ వీధిలో ఉన్న రిటైర్డ్ ఎస్సై సుబ్రహ్మణ్యం పిల్లై మృతికి బాస్ ఆధ్వర్యంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆయన గతంలో పిపిఎస్ అధ్యక్షులుగా కూడా పనిచేయడం జరిగింది. పట్టణంలో ఉన్న ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. రిటైర్డ్ ఎస్సై సుబ్రహ్మణ్యం పిళ్ళై మృతికి బలిజ అభ్యుదయ సేవా సంఘం తరపున పూలమాల సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎం. సుధాకర్, అధ్యక్షుడు వి ఎం రూపేష్, చెంచు రెడ్డి, డాక్టర్ జనార్ధన్, దైవప్రసాద్, పుష్పాల వెంకటేశ్వర్లు, ఎన్జీవో ఆనంద్, పి పి ఎస్ అధ్యక్షులు నరసింహులు, కోటి, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## హేమకు జాతీయ అవార్డు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీయూ వృక్షశాస్త్ర విభాగంలో ప్లాంట్ వైరాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ ఎం హేమ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సేంద్రీయ వృక్ష సంరక్షణ పరిశోధనలో కృషి చేసిన వారికి ప్రతి మూడు ఏళ్లకోసారి అందించనున్న దొడ్డ రాఘవరెడ్డి మెమోరియల్ అవార్డును 2023-25 సంవత్సరానికిగాను ప్రొఫెసర్ హేమకు అందించనున్నారు. ఈనెల 26వ తేదీ నుంచి 28 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న 'స్థిరమైన వ్యవసాయం, వ్యవసాయ-ఎగుమతి ప్రమోషన్ కోసం మొక్కల ఆరోగ్య నిర్వహణలో ఆవిష్కరణలు' అనే జాతీయ సమావేశంలో ఆమెకు అవార్డుతో పాటు నగదు బహుమతిని అందజేయనున్నారు. ఈ సందర్భంగా వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్, అధ్యాపకులు ఆమెకు అభినందనలు తెలిపారు.

## నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు

**పెనుమూరు మేజర్ న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం నేటి నుంచి ప్రారంభం కానుంది. సౌదీ అరేబియాలో నెలవంక కనిపించినట్లు మతపెద్దలు తెలిపారు. రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కాబోతోంది. గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం. దీనిలో భాగంగా బుధవారం గుజరాత్ రాష్ట్రంలో నెలవంక దర్శనమిచ్చిందని గురువారం నుంచే ఉపవాస దీక్షలను ప్రారంభిస్తున్నట్లు మత పెద్దలు తెలిపారు. దీంతో పెనుమూరు నూరాని మసీదును విద్యుత్ దీపాలంకరణతో అలంకరించి పండుగ వాతావరణం నెలకొల్పారు. ఈ మొదటి రంజాన్ ఉపవాస దీక్షలను ఉదయం 5.13 సహరి చేసి సాయంత్రం 6.25 నిమిషాలకు ఇఫ్తార్ నిర్వహిస్తున్నట్లు మత పెద్దలు తెలిపారు. మరోవైపు రంజాన్ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటును ప్రభుత్వాలు కల్పించాయి.

## డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యాలతో జిల్లా రవాణా శాఖ అధికారి సమావేశం



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో తిరుపతి నగరంలో అన్ని డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన రియల్ టైం గవర్నెన్స్ ద్వారా రవాణా శాఖ సేవలు పూర్తిగా పర్యవేక్షణలో ఉన్నాయి. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం ద్వారా అన్ని సేవల సంతృప్తి స్థాయిలను రికార్డ్ చేస్తూ రవాణా శాఖ పనితీరు పట్ల స్పందన నమోదు కావడం జరుగుతుంది. ఈ తరుణంలో తక్షణ సమావేశం ఏర్పాటుచేసి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ కొన్ని సూచనలు ఇచ్చారు. మోటార్ సైకిల్ కారు సంబంధిత ఎల్ ఎల్ ఆర్ ఫీజు 410 రూపాయలు , డ్రైవింగ్ లైసెన్స్ కు రెండు రకాల వాహనాలు కలిపి 1260 రూపాయలు మరియు నిర్దేశించిన సర్వీస్ ఛార్జ్ మాత్రమే చెల్లించాలని ఆదేశించారు. డ్రైవింగ్ లైసెన్స్ సేవలకు నిర్దేశించిన ఫీజు అంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి హెచ్చరించారు. ఇంటరాక్టివ్ వాయిస్ రికార్డింగ్ సిస్టం ద్వారా అన్ని సేవలకు సంబంధించిన లావాదేవీలను, అధికారుల పనితీరులను సంబంధిత పౌరుల ద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు రికార్డ్ చేస్తుందనితెలియజేస్తూ, ఫీజుల వసూళ్లలో పారదర్శకత పాటించాలని పౌరుల సేవల పట్ల నిర్దేశిత నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. అనధికారంగా నడుపుతున్న డ్రైవింగ్ స్కూల్స్ పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, అతికానాజ్, మోహన్ కుమార్, ఆంజనేయ ప్రసాద్, స్వర్ణలత పరిపాలన అధికారులు విజయ్ కుమార్ విజయ్ ప్రశాంతి పాల్గొన్నారు.

## సమగ్ర యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడి




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రైతులు మామిడి పంటలో శాస్త్రవేత్తల సూచనల సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను అవలంబించాలని, అప్పుడే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందడానికి వీలవుతుందని రాస్ ప్రధాన కార్యదర్శి డా.యస్.వెంకటరత్నం తెలిపారు. రాష్ట్రీయ సేవా సమితి, కోకోకోలా ఫౌండేషన్, న్యూ ఢిల్లీ వారి సహకారంతో ఈ బుధవారం రాస్ ప్రధాన కార్యాలయంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతులకు ప్రదర్శనా క్షేత్రాల నిమిత్తం మల్టీ-కె, జీవన ఎరువులు, జీవ సంబంధిత పురుగుమందులు, కానుగ నూనె మ్యాంగో స్పెషల్ సూక్ష్మ పోషక మిశ్రమాన్ని పూతలపట్టు, పులిచెర్ల, వెదురుకుప్పం, ఎర్రావారిపాలెం మండలాలకు చెందిన సుమారు 80మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీలయినంతవరకు సిఫారసు మేరకు మాత్రమే రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడాలని సూచించారు. జీవన ఎరువులు, జీవ సంబంధిత పురుగుమందులు వాడడం ద్వారా రసాయనాల వినియోగాన్ని తగ్గించడమే గాకుండా నాణ్యమైన మామిడి ఉత్పత్తులు సాధించవచ్చని ఆయన రైతులకు తెలియజేశారు. రాస్ -- కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా.శ్రీనివాసులు, కెవికె శాస్త్రవేత్తలు సుధాకర్, అనిల్ కుమార్ మాట్లాడుతూ రాస్ ద్వారా కేవీకే వారు చేపడుతున్న 'మ్యాంగో ఉన్నతి' ప్రాజెక్ట్ గురించి వివరించి, మామిడి తోటల్లో లెగ్యూమ్ జాతికి చెందిన పప్పుధాన్యపు పంటలు నూనె గింజల పంటలు సాగు చేసి కలియదున్నినట్లయితే భూసారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. నాణ్యమైన మామిడి ఉత్పత్తుల కొరకు రైతులు వీలయినంతవరకు సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాము కుమార్, రాస్ ప్రాజెక్టు సిబ్బంది సాయి చంద్ర బాబు, నీరజ్, పూతలపట్టు, పులిచెర్ల, వెదురుకుప్పం, ఎర్రావారిపాలెం మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



## పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్లు అలిపిరి డిపో, బాలాజీ లింకు బస్టాండ్ ఆవరణలో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం జరిగిన కార్యక్రమానికి హైదరాబాద్ ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ డైరెక్టరేట్ యువజన అధికారి, ఆర్ సైదా ముఖ్యఅతిథిగా హాజరై ఎన్ఎస్ఎస్ కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో ప్రాముఖ్యత గా నిలుస్తుందన్నారు. ఇది ఇంట్లో చుట్టుపక్కల ప్రాంతాలలో క్రమశిక్షణ, పరిశుభ్రత పట్ల బాధ్యతాయుత భావాన్ని పెంపొందించడంలో ఎలా సహాయపడుతుందో హైలైట్ చేశారు. పరిశుభ్రత ప్రాముఖ్యత ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కాపాడుకోవడంలో వ్యక్తుల పాత్ర గురించి అవగాహన కల్పించి అలిపిరి డిపోలో శుభ్రపరిచే సెషన్‌తో ఈ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. అలిపిరి డిపో పరిసరాల సమీపంలో దాదాపు 40 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు, సగం టోన్ చెత్తను సేకరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐవీ లలిత కుమారి, అలిపిరి డిపో మేనేజర్ ఎస్. హరిబాబు పాల్గొని పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించడంలో స్వచ్ఛంద సేవకులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి ప్రయత్నాలు సమాజ శ్రేయస్సుకు నేరుగా ఎలా దోహదపడతాయో నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బి. విశాలి, డాక్టర్ కె.రుక్మిణి, అలిపిరి డిపో పుష్పలత అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్, ప్రభాకర్ అసిస్టెంట్ మేనేజర్, అలిపిరిలోని ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల బడ్జెట్‌పై రాజకీయ దుష్ప్రచారం

**- ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ ఖండన**



**గుడిపాల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అసెంబ్లీలో ఇటీవల ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌పై వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు రాజకీయ ప్రయోజనాల కోసమేనని గుడిపాల మండల ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ అన్నారు. బడ్జెట్‌ను వక్రీకరిస్తూ ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నం జరుగుతోందని మండిపడుతూ ఎంపీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోళ్ళ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన, విద్య, ఆరోగ్యం వంటి కీలక రంగాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. మండల స్థాయిలో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించడం వల్ల నేరుగా ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సమయంలో, వారికి ఊరట కలిగించే విధంగా సంక్షేమ పథకాలకు తగిన నిధులు కేటాయించామని తెలిపారు. పేదల సంక్షేమాన్ని విస్మరించామని ఆరోపించడం సరికాదని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు కేవలం విమర్శలకే పరిమితం కాకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి సహకరించాలని సూచించారు. ఈ బడ్జెట్ అమలుతో గుడిపాల మండలంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతమవుతాయని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మాటలకే కాదు, పనులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బడ్జెట్ అమలుపై ప్రజల్లో అపోహలు కలగకుండా సరైన సమాచారం గ్రామస్థాయిలో చేరవేయాలని ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ పార్టీ నాయకులకు సూచించారు.

# 23 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు..

- జిల్లా వ్యాప్తంగా 84 పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి
- మాస్ కాపియింగ్ జరగకుండా 4 ఫ్లైయింగ్, 10 సిట్టింగ్ స్కాడ్లు ఏర్పాటు
- సీసీకెమెరాల నిఘా నీడలో జరిగే పరీక్షలు 61,015 మంది విద్యార్థులు
- అన్ని శాఖల సమన్వయంతో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు
- నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ: ఆర్ఐఓ జి రాజశేఖర్ రెడ్డి వెల్లడి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్నాయని, ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 84 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆర్ఐఓ జి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. పరీక్షకె కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థులు అర్థగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. జిల్లాలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరగనున్న పరీక్షలకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 30,319, సెకండ్ ఇయర్ విద్యార్థులు 30,696 మంది పరీక్షలకు హాజరుకానున్నారని తెలియజేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేశామని, ఎటువంటి అవకతవకలు వీలులేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని చెప్పారు. పరీక్షల పర్యవేక్షణ కోసం 4 ఫ్లైయింగ్, 10 సిట్టింగ్ స్కాడ్లు ఏర్పాటు చేశామని, దీంతో పాటు లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణతో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

**-పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ :** సమస్యాత్మక కేంద్రాలలో మరింత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, మాలాప్రాక్టీస్, మాస్కాపీయింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లును మూసివేయడం జరుగుతందని చెప్పారు. విద్యార్థులు నేరుగా వెబ్సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకుని పరీక్షా కేంద్రాలకు హాజరుకావచ్చని, కళాశాలతో ఎటువంటి సంబంధం ఉండదని తెలిపారు. పరీక్షల సమయంలో ప్రైవేటు కళాశాలలు విద్యార్థులకు అసౌకర్యం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అన్ని పరీక్షాకేంద్రాలలో రవాణా సౌకర్యం, త్రాగునీరు, మెడికల్ క్యాంప్లు, విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.

**ప్రశాంతంగా పరీక్షలు రాయండి :** ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, ఎలాంటి ఒత్తిడికి గురికా వద్దని, మాస్ కాపీయింగ్ పై ఆధార పడకూడదు. ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తాం. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నాం. విద్యార్థులకు ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08772237200 ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# పారిశ్రామిక విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

## - సిఎండి శివశంకర్ లోతేటి



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల విద్యుత్ సంబంధిత సమస్యలపై 26 వినతులు అందినట్లు ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వెల్లడించారు. బుధవారం తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 26 మంది పారిశ్రామిక వినియోగదారులు తమ సమ్యల్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి పథంలో పయనించేందుకు వీలుగా పారిశ్రామిక విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టామని తెలియజేశారు. ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. అయితే ఒకట్రెండు చోట్ల ఓల్టేజ్ లో హెచ్చుతగ్గులు నమోదవుతున్నట్లు వినియోగదారులు తెలియజేశారన్నారు. అదేవిధంగా సోలార్ విద్యుత్ బిల్లింగ్, ట్రూ-ఆప్, ఎఫ్ పిపిసిఎలకు సంబంధించి కొందరు వినియోగదారులు వినతులను అందజేశారని తెలిపారు. పారిశ్రామిక వినియోగదారుల సమస్యల్ని సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి నెలా మొదటి బుధవారం ఉదయం 10:30 గం॥ల నుంచి 11:30 గం॥ల వరకు ఆయా జిల్లాల్లోని సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాల్లోనూ, మూడవ బుధవారం ఉదయం 10:30 గం॥ల నుంచి 11:30 గం॥ల వరకు తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోనూ పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ ఒ హెచ్ఆర్డి) కె.గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, ఆర్. పద్మ,కె.ఆదిశేషయ్య,ఎం. ఉమాపతి,ఎం.కృష్ణా రెడ్డి, సి హెచ్ రామచంద్రరావు,కె.సంపత్ కుమార్,ఎం.మురళీ కుమార్, జనరల్ మేనేజర్లు జగదీష్, శ్రీనివాసులు,లత తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతల మృతికి సంతాపం ఎమ్మెల్యే సతీమణి సంతాపం



**పలమనేరు మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని ఆకస్మికంగా మృతి చెందిన ఇద్దరు టీడీపీ నేతలకు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సతీమణి రేణుకా రెడ్డి స్థానిక టీడీపీ నాయకులతో కలసి నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేశారు. వీ.కోట మండలం కుంబార్లపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ గణపతి మంగళవారం గుండెపోటుకు గురై మృతి చెందారు. అదేవిధంగా పలమనేరు మండలం కొలమాసనపల్లి పంచాయతీ గొల్లపల్లికి చెందిన రిటైర్డ్ పోలీస్ అధికారి, పలమనేరు పరిరక్షణ సమితి నాయకులు, టీడీపీ సీనియర్ నేత అయిన సుబ్రహ్మణ్యం పిళ్ళయ్ మంగళవారం రాత్రి గుండె పోటు కారణంగా మృతి చెందారు. దీంతో వారి పార్థీవ దేహాలను ఆమె మండల టీడీపీ నాయకులతో కలసి సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సంతాప కార్యక్రమంలో మాజీ ఎంపిపి సులోచన రంగనాథ్ మండల నాయకులు రాంబాబు, రంగనాథ్, ధీరజ్, శభరీష్, పలమనేరు మండల నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్, వెంకట ముని రెడ్డి, పెద్దబ్బ, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శాంతి యుతంగా జరుగుతున్న ఆర్ఎస్ఎస్ శాఖపై దాడిచేయడం దారుణం

**– ఆర్ఎస్ఎస్ సంఘ్ చాలక్ పి ఆనంద రెడ్డి, సంపర్గ ప్రముఖ చేవూరు శ్రీనివాసులు**



**కోట,మేజర్ న్యూస్:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్( ఆర్ఎస్ఎస్) దైనందిన కార్యక్రమాల్లో భాగమైన శాఖ ఎంతో కాలంగా విశాఖపట్నం ఆంధ్రా విశ్వవిద్యాలయం మైదానంలో ప్రశాంతంగా జరుగుతోంది. ఆర్ఎస్ఎస్ కు వందేళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగానూ, విశాఖ నగరంలోనూ పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆర్ఎస్ఎస్ ఎదుగుదలను సహించలేని కొన్ని శక్తులు మంగళవారం రాత్రి ఆంధ్ర విశ్వవిద్యాలయం బాస్కెట్ బాల్ కోర్టు వద్ద జరుగుతున్న శాఖ పై దాడి చేశాయని ఆర్ యస్ యస్ తిరుపతి జిల్లా సంఘ్ చాలక్ పేర్నాటి ఆనంద రెడ్డి, కోట ఖండ సంపర్గ ప్రముఖ చేవూరు శ్రీనివాసులు పేర్కొన్నారు.కోట లో బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ దాడి జరుగుతున్న సమయంలో స్వయం సేవకులు భారతమాతను కీర్తిస్తూ ప్రార్థన చేస్తున్నారన్నారు. భారత్ మాతాకీ జై అంటూ ప్రార్థన చేస్తుండగా కొందరు ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే విధంగా నినాదాలతో కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. అయినప్పటికీ సంఘ కార్యకర్తలు సమయమనం కోల్పోలేదన్నారు. పోలీసుల సమక్షంలో ఇదంతా జరిగింది. అయితే విచిత్రంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు విశ్వవిద్యాలయంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కవాతు చేశారంటూ కొన్ని వర్గాలు విష ప్రచారానికి తెర తీశాయి. ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలన్నీ చట్టానికి లోబడి శాంతియుతంగానే జరుగుతాయి. ఎక్కడ హింసకు, విద్వేషాలకు తావు ఉండదు. ప్రశాంతంగా ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న శాఖపై దాడికి పాల్పడిన వారే ఆర్ఎస్ఎస్ తమపై దాడి చేసిందంటూ తప్పుడు ప్రచారం చేయడం బాధాకరం. విశాఖ తో పాటు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రశాంతంగా ఉండాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటుందన్నారు. ఎటువంటి హింసకు ఆర్ఎస్ఎస్ అవకాశం ఇవ్వదని మరో మారు స్పష్టంగా తెలియ జేస్తున్నామన్నారు.

# జాతీయ సదస్సు ప్రారంభం



**కుప్పం,మేజర్ న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కుప్పం ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ వారి ఆర్థిక సహకారంతో బ్లాక్ బక్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో తెలుగు శాఖ వారు తెలుగు నవల – సామాజిక చైతన్యం అనే అంశం పై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్ బి ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజాన్ని సాహిత్యం ప్రభావితం చేస్తుందనడంలో సందేహం లేదని అలాగే ఆధునిక సాహిత్యంలో కథ నవల నాటకం అనేక సాహితీ ప్రక్రియల్లో విభిన్నమైన ప్రక్రియ నవల అని తెలియజేస్తూ నవల ద్వారా మానవ జీవితాన్ని సంస్కృతి సాంప్రదాయాలను సంపూర్ణంగా విశ్లేషించే అద్భుతమైన ప్రక్రియ నవల అని గుర్తు చేస్తూ అలాంటి నవలా సాహిత్యం మీద జాతీయ సదస్సు నిర్వహించిన తెలుగు విభాగాధిపతి డా ఏ చంద్రబాబును అభినందిస్తున్నానని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా బి ఆర్ డి సురేష్ బాబు, కుప్పం పుంగనూరు మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మాట్లాడుతూ కాలానుగుణంగా సమాజంలోని వినూత్నమైనటువంటి సాంఘిక దురాచారాలను రూపుమాపుకుంటూ సమాజానికి కృషి చేసిన సాహిత్యం నవల అని తెలిపారు. ద్రవిడు విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆచా ర్యులు కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగు సాహిత్యంలో వినూత్నమైన మార్పులు రావడం, అణిచివేతకు గురైనటువంటి కాలం నుండి అనేక వర్గాల వారికి స్వేచ్ఛ స్వాతంత్రం విముక్తి లభించడానికి కృషి చేసినటువంటి సాహితీ ప్రక్రియలు నవల ప్రధానమని గుర్తు చేశారు. తెలుగు సాహిత్యంలో ప్రముఖ రచయిత నవలాకారుడైన డా వి ఆర్ రాసాని మాట్లాడుతూ ప్రతి తరంలోనూ సమాజాన్ని ప్రతిభ చేసే రచనలు రావడం ఒక ఎత్తు అయితే సమాజాన్ని చైతన్య పరిచే కోణంలో నవలలు రావడం ఒక ఎత్తు అని సమాజంలో ఉన్న కుళ్ళు ను కడిగి వేయడానికి ఒకనాటి బూర్జువా వ్యవస్, భూస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసి బానిస సంకెళ్ల నుండి విముక్తున్ని కలిగించిన సాహిత్యం నవలాని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పి.యం ఉష కోఆర్డినేటర్ వి నారాయణమూర్తి, డా కె మాధవి, శ్రీమతి నమ్రత, తెలుగు అధ్యాపకులు డా గొర్రెల నాగరాజు, డి ఈశ్వరాచారి తదితర అధ్యాపక అధ్యాపకేతర్లు విద్యార్థిని విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఆచార్యులు అధ్యాపకులు పరిశోధక విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసినట్లు తెలిపారు.

# అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డుల మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన డిఎంఏసి కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కన్వీనర్, ఎన్ వేలాయుధం, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల మేరకు, అర్హత కలిగిన ప్రతి ఒక్క ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దశలవారీగా డి ఎం ఏ సి కమిటీ సమావేశాలు నిర్వహించి అక్రిడేషన్ కార్డులు మీడియా ప్రతినిధులకు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు, ఎస్ గంగాధర్, జి రమేష్ బాబు, ఏ బాలాజీ, లక్ష్మీపతి, హరి ప్రసాద్, గోపి, పి రాజేంద్ర నాయుడు, పి చంద్ర ప్రకాష్, జగదీష్, వై కాళేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్సర్ బుక్లెట్స్ తరలింపు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఈనెల 23 వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలకు ఆన్సర్ బుక్లెట్ల బండిల్స్ ను అధికారులు తరలించారు. ఈ మేరకు బుధవారం తిరుపతి జిల్లా ఆర్ఓ కార్యాలయం నుంచి జిల్లాలో ఏర్పాటు చేసిన 84 పరీక్షా కేంద్రాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పలు వాహనాలలో ఆన్సర్లబ్బుక్లను తీసుకెళ్లారు. విద్యార్థులు జవాబులు రాసేందుకు వీలుగా సబ్జెక్టుల వారిగా ప్రశ్నల సరళి ఆధారంగా అవసరాన్ని బట్టి 24, 32 పేజీలతో రెండు రకాల ఆన్సర్ బుక్లెట్లను అందించనున్నారు.

## రేపటి నుంచి ఇయర్లీ ప్యాటర్న్ పరీక్షకు హాల్ టికెట్ల జారీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీయూ పరిధిలో ఇయర్లీ ప్యాటర్న్ విధానంలో యూజీ పూర్తి చేసి సబ్జెక్టులు తప్పిన విద్యార్థులకు ఈనెల 26 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షల కోసం ధరకాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం నుంచి హాల్ టికెట్లను జారీ చేయనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇయర్లీ ప్యాటర్న్ విధానంలో చదివిన విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలకు ఇదే చివరి అవకాశం కావడంతో అభ్యర్థులు అప్రమత్తం కావాలని అధికారులు సూచించారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కల్యాణం కమనీయం

**శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని కళ్యాణోత్సవం**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని కళ్యాణం కన్నులు పండువుగా నిర్వహించారు. శివపార్వతులు కల్యాణవేదిక ముక్కోటిదేవతలతో అలరారగ పంచాభూతాలు ఆశీర్వచనాలతో ఆది దంపతుల కళ్యాణం వేడుకగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవంకు రాజకీయ ప్రముఖులు, అధికారులు, భక్తులు, పట్టణ ప్రముఖులు హాజరు కాగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణ శుభ గడియాల్లో వివాహం చేసుకునేందుకు నూతన వధూవరులు కల్యాణ మండపం వద్ద ఆశీనులైయ్యారు. మంగళవారం రాత్రి ఆలయం నుంచి స్వామి వారు నూతన వరుడుగా ముస్తాబై గజవాహనారురుడై విడిది మండ పానికి రాగా జగన్మాత శ్రీ జ్ఞానప్రసూనాంబ అమ్మవారు నూతన వదువుగా స్వర్ణ కాంతులతో విరాజిల్లుతు సింహవాహనంపై వేదిక వద్దకు చేరుకున్నారు. శభాపతి రాయబారం ముగియగా బుధవారం ఉదయం నాలుగు గంటలు ముహూర్తం సమయంలో ఆలయ వేదపండితులు, అర్చకగణం మంగళ వైయిద్యాలతో పరమేశ్వరుడు కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్నారు. కళ్యాణ గడియలు సమీపించగావేద పండితులు ఆది దంపతుల కళ్యాణోత్సవం ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇదే సమయంలో నూతన జంటలు మంగళ్యధారణతో నూతన వధువరులైయ్యారు. స్వామిఅమ్మవార్లుకు ముత్యాల తలంబ్రాలు పోసి శివనామస్మరణలతో ఆలయానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఈఓ టి.బాపిరెడ్డి, చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, జి.గోపీనాథ్, గుర్రప్ప శెట్టి, బోర్డు సభ్యులు, దేవస్థానం అధికారులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.









## కమిషనర్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక సంస్థ కమీషనర్ నరసింహ ప్రసాద్‌ను బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మునిసిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ నందు బుధవారం ఘనంగా సన్మానించారు. చిట్టిబాబు మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు నగర అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికిన, సౌమ్యుడు, నిరంతర శ్రామికుడు, చిత్తూరు నగర కార్పొరేషన్ కమిషనర్ నరసింహ ప్రసాద్‌కు స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా పదోన్నతి పొందడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి, నాయకులు సత్య, రెడ్డి మస్తాన్, హేమంత్ చౌదరి పాల్గొన్నారు.

## నిరుపేద వధూవరులకు అండగా జగన్ చారిటబుల్ ట్రస్ట్

**ఉచితంగా 48 మంది వధూవరులకు బంగారు తాళిబొట్లు పంపిణీ**

**ఎంపీ ఎం.గురుమూర్తి, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా గత 20ఏళ్లుగా కొనసాగిస్తున్న సంప్రదాయాన్ని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కొనసాగించారు. జగన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద నూతన వధూవరులకు ఆర్థిక చేయూతను అందించారు. స్వామివారికళ్యాణం సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు కాబోయే 48 మంది నూతన వధూవరులకు ఉచితంగా బంగారు తాళిబొట్లు, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ మద్దెల గురుమూర్తి పాల్గొని నూతన వధూవరులకు బంగారు తాళిబొట్లు పంపిణీ చేశారు. గత రెండు దశాబ్దాలుగా నిరుపేద కుటుంబాల్లో పెళ్లి వేడుకలకు అండగా నిలవడం ఈ ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉన్నం వాసుదేవ నాయుడు (ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి) శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్,మున్నా రాయల్,బుల్లెట్ జయ శ్యామ్ రాయల్, కొల్లూరు హరి నాయుడు, ఫజల్,రామచంద్ర రెడ్డి, లీల, జూమ్లేష, పెరుమాళ్ చౌదరి, కంచి గురవయ్య, అడ్వకేట్ శేఖర్, లక్ష్మీపతి, కాణిపాకం సురేష్, కుమారు, జిలాని, ప్రెస్ శేఖర్, బాలిశెట్టి శేఖర్, యోగ యాదవ్, ఆర్ట్ మని, పాలమంగళః రవి, జీవీకే రెడ్డి, జై కృష్ణ, మణి, వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వంద రోజులు యాక్షన్ ప్లాన్‌పై మండల విద్యాశాఖ అధికారులకు రివ్యూ మీటింగ్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పదవ తరగతి విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించడానికి ఏర్పాటు చేసిన వందరోజుల యాక్షన్ ప్లాన్‌పై బుధవారం మండల విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రివ్యూ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని 31 మండలాల మండల విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు. పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల కార్యక్రమం పర్యవేక్షకులు మండల కేంద్రాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచుటకు నిరంతరం మండల విద్యాశాఖ అధికారులు ఇతర అధికారులు పాఠశాలల ను పర్యవేక్షించాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు మండల పరిధి లోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో విద్యార్థుల అభ్యసనాస్థాయిలను గురించి చర్చించాలని తెలిపారు. గత రెండు విద్యాసంవత్సరాలలో 10వ తరగతి ఉత్తీర్ణతా శాతం తక్కువగా గల పాఠశాలను గుర్తించి వాటి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలకు గైర్హాజరు కాకుండా చూడాలని తెలియజేసారు. గణితం సైన్స్ నందు విద్యార్థుల ఉత్తీర్ణత మెరుగుపరచాలని తెలియజేశారు .వివిధ మండలాలలో విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను మండల విద్యాశాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. .పదవ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించని ప్రధానోపాధ్యాయులు ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కే రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పదవ తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని హాస్టల్ నందు వుంచి చదివించడం జరుగుతున్నదని తెలియజేసారు. ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పిల్లలు అందరూ సైనింగ్ స్టార్స్ గా కావడానికి ప్రతి ఉపాధ్యాయుడు మండల విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు .ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న జిఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. సమగ్ర శిక్షా ఏపీసి మద్దిపట్ల వెంకట రమణ పీఎం శ్రీ పాఠశాలలో లైబ్రరీలు, ప్రయోగశాలు, ప్లే గ్రౌండ్ పరిశీలించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. జిల్లాలోని 42 పీఎం శ్రీ పాఠశాలలను సందర్శించడానికి కేంద్ర ప్రభుత్వం వారు పంపే ఐఏఎస్ క్యాడర్ అధికారులు ఈనెల 24, 25, 26 తేదీలలో పర్యవేక్షణ ఉంటుందని కావున పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలియజేసారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## చెరుకు రైతులను ఆదుకోవాలి : ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** అసెంబ్లీ సమావేశాల్లో జిల్లా చెరుకు రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ కోరారు ఈ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ చిత్తూర్ జిల్లాలో రైతులు ఎక్కువమంది చెరుకు మామిడి పంటలపై ఆధారపడి ఉన్నారని అందువల్ల చెరుకు మామిడికి మద్దతు ధర కల్పిస్తే రైతులు మరింత అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు అదేవిధంగా ప్రతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఐ వి ఎఫ్ కు సంబంధించిన పరికరాలను అందుబాటులోకి తెస్తే తద్వారా సంతానం లేని వారికి సంతానం కలిగించవచ్చునని అదేవిధంగా వారు కోరుకుంటే ఒకే సారీ నలుగురు పిల్లలు కూడా



పుట్టించే అవకాశం ఇందులో ఉందని అన్నారు తద్వారా రాష్ట్ర జనాభా పెరిగే అవకాశం కూడా ఉందని ఆయన అన్నారు తరువాత నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## మానవ జీవన శైలిలో యోగా ఒక భాగం

**– జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**




**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** మానవ జీవన శైలిలో యోగ ఒక భాగంలో భావించి ప్రతి ఒక్కరు యోగ చేయాలని చిత్తూరు జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తెలిపారు. బుధవారం నగరంలోని స్థానిక పివికేఎన్ ప్రభుత్వ కళాశాలలో యోగా శిక్షణ పొందిన వారికి డిప్లమా ఇన్ యోగ సర్టిఫికెట్ల ప్రధానం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రనగర్ విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా యోగాభ్యాసం పూర్తి చేసిన వారికి డిప్లమా ఇన్ యోగ సర్టిఫికటటట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. జీవనజ్యోతి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నాగేంద్ర న్యాక్ కోఆర్డినేటర్ హరి ప్రసాద్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ భాను ప్రకాష్, యోగ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసులు నాయుడు కళాశాల యోగ కోఆర్డినేటర్ రమేష్ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో 124 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



**పలమనేరు మేజర్ న్యూస్:** పట్టణంలో ఉన్న శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో బుధవారం(18/2/26) ఏపీ స్కిల్ డెవలప్మెంట్,డి ఎస్ టి ఓ,కళాశాల యాజమాన్యం సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాకు ప్రముఖ 25 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.ఇందులో 254 మంది పాల్గొనగా 123 మంది ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. 21 మందిని షార్ట్ లిస్ట్ చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం నందు చిత్తూరు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గుణశేఖర్ రెడ్డి,కళాశాల చైర్మన్ ఇంటి మనోహర్, పలమనేరు ఎంపీడీవో భాస్కర్, హాజరై ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ... ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు శ్రీ విద్యా డిగ్రీ కళాశాల యజమాన్యం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాబ్ మేళాకు విశేషమైన స్పందన రావటం శుభపరిణామమని అన్నారు. చెన్నై,బెంగళూరు,హైదరాబాదు వంటి నగరాలకు వెళ్లకుండా కళాశాల ప్రాంగణంలోకి కంపెనీ ప్రతినిధులను పిలిపించి ఉద్యోగాలు కల్పించటం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమం నందు స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ చైతన్య, శశి కుమార్, స్వర్ణాంధ్ర 2047 కన్వీనర్ కళ్యాణ్ చక్రవర్తి, కళాశాల డైరెక్టర్ హర్ష, శివ, శ్రీ సిటీ హెచ్ ఆర్ ప్రియా, గ్రో హెచ్ ఆర్ పల్లవి, కిరణ్,వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేత పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిసిన నాయకులు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వైసీపీ నేత పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డిని వెదురుకుప్పం కు చెందిన వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సుధీర్ రెడ్డిని బెంగళూరులో వైసిపి జిల్లా యువత విభాగం కార్యదర్శి కే ధనరాజ్, బెంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్త కాణాల నూపాల్ రెడ్డి లుసన్మానించి సత్కరించారు.

## 28న ఛలో విజయవాడను జయప్రదం చేయండి

**–బీసీ ఐక్య సంఘర్షణ సమితి వ్యవస్థాపకుడు నారగోని పిలుపు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** బీసీల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 28న విజయవాడలో చేపట్టే ధర్నాకు జిల్లాలోని బీసీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని బీసీ ఐక్య సంఘర్షణ సమితి వ్యవస్థాపకుడు, నేషనల్ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ వీజీఆర్. నారగోని పిలుపు నిచ్చారు. బుధవారం యూత్ హాస్టల్లో బీసీ ఐక్య సంఘర్షణ సమితి నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వినియోగించుకొని వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి పాలకులు వారిని కట్టు బానిసలుగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీలంటే ప్రభుత్వాలు చిన్నచూపు, నిర్లక్ష్య వైఖరి కారణంగానే బీసీలు అన్ని రంగాలలో వెనుబడుతూ మరింత అణగారుతున్నారని వాపోయారు. కులవృత్తిదారులుగానే బీసీలను మిగిలుస్తూ రాజకీయ ఎదుగు దల లేకుండా చేయడం దుర్మార్గ చర్య అన్నారు. ఈ నేపథ్యంలో బీసీల హక్కుల సాధన కోసం మరింత ఉద్యమంతో పాలకులపై ఒత్తడి తెచ్చి వాటి సాధనకోసం ఐక్యతతో ముందడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల సాధనతో అభివృద్ధి సుసాధ్యమన్నారు. సాధనతో అభివృద్ధి సుసాధ్యమన్నారు. ప్రభుత్వం



బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీ మహిళలకు సబ్ కోటానిస్తూ చట్టసభల్లో వారికి రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కేంద్రం తలపెట్టిన జనగణన, కుల గణన నేపథ్యంలో సమగ్ర కుల గణన ఫార్మేట్లో ఓబీసీ కాలం లేకపోవడం దారుణమన్నారు. కులగణన ఫార్మేట్లో లో ఓబీసీ కాలం చేర్చి బీసీల కుల గణన సమగ్రవంతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో విజయవాడలో ఈనెల 28న వెయ్యి మంది బీసీలతో చేపట్టే ధర్నాకు బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా రాజశేఖర్, నాగులయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గండికోట నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎన్.విజయ్కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గౌతమ్, కడప జిల్లా అధ్యక్షుడుగా రంగనాథ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.జయచంద్ర గౌడ్, నేషనల్ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షురాలు పట్టూరి దేవి, రాష్ట్ర కో ఆర్డినేటర్,రుస్వామి, కట్టా రమేష్, బీసీలు పాల్గొన్నారు.

## పిచ్చయ్య కుటుంబానికి న్యాయం చేయాలి-డిసిసి అధ్యక్షుడు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గం శ్రీరంగరాజు పురం మండలం డి ఆర్ ఆర్ పురం గ్రామానికి చెందిన పిచ్చయ్య కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రమేష్ కోరారు. బుధవారం



ఆయన మాట్లాడుతూ పిచ్చయ్య గత 50 సంవత్సరాల అనుభవంలో ఉన్న భూమిని కొంతమంది అగ్రవర్ణాల వారు కాజేశారని వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిసిసి అధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. పిచ్చయ్యకు ప్రభుత్వం పట్టాలు సైతం ఇచ్చి ఉన్నారని, కోర్టులో సైతం ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, అయినప్పటికీ తన భూమిలోకి ప్రవేశించే పరిస్థితులు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ తరఫునఈ విషయమై జిల్లా కలెక్టర్ ను సంప్రదించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వెంటనే స్పందించి పిచ్చయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి బుధవారం అధికారులు ను గ్రామానికి పంపడం జరిగిందన్నారు. కానీ తహసిల్దారు అందుబాటులో లేకపోవడంతో రెవెన్యూ సమస్యను మరో పది రోజుల్లో పరిష్కరిస్తామని కలెక్టర్ చెప్పడం సంతోషదాయకమన్నారు. పిచ్చయ్యకు కలెక్టర్ న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు రమేష్ చెప్పారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై పిల్లలకు అవగాహన

**గంగాధర నెల్లూరు మేజర్ న్యూస్:** పాల సముద్రం మండలం బలిజ కండిగ ప్రభుత్వ పాఠశాలలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు పాలసముద్రం ఎస్సై రాజశేఖర్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు చాక్లెట్లు బిస్కెట్లు ఇచ్చిన తీసుకోకూడదని అదేవిధంగా ఎవరైనా తాకరానిచోట తాకితే వెంటనే ఉపాధ్యాయులకు కానీ తల్లిదండ్రులకు విషయం తెలియజేయాలని ఆయన అన్నారు అదేవిధంగా స్కూళ్లకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు దారిలో గుర్తు తెలియని వ్యక్తుల వాహనాలు ఎక్క కూడదని ఎప్పుడు జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు తరువాత బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు తరువాత ధైర్య స్పర్శ ఫ్లెక్సీలను ఏర్పాటు ఆయన చేశారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో బట్టబయలైన అవినీతి : డ్వామా పీడీ

**– చెట్లు లేకుండానే నగదు బదిలీ**

**– అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన పిడి**

**ఎస్ఆర్ పురం మేజర్న్యూస్ :** గ్రామీణ ప్రాంతంలో వలసలను నిర్మించాలని గ్రామంలోని వారికి పనులు కేటాయించాలని ఉన్నత లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టడం



జరిగింది. కానీ ఎస్ఆర్ పురం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఉపాధి సామాజిక తనిఖీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మాయాజాలం గుర్తు రట్టయింది. ఉపాధ హామీ డ్వామా పిడి రవికుమార్ ఆధ్వర్యంలో బహిరంగంగా సామాజికతను నిర్వహించారు. ఈ తనిఖీలలో పుల్లూరు పద్మాపురం ముంగుంట ఈకే కండ్రిగ పంచాయతీల్లో పాటు కొన్ని పంచాయతీలు ఉపాధి హామీ పనులు చేయకుండానే ఇతరులకు బిల్లులు పెట్టిన వైనం బట్టబయలైంది. చెట్లు ఒక రైతులకు మంజూరు చేస్తే మరొక రైతు పురంలో చెట్లు నాటడం జరిగింది.తక్కువ పనిచేసి ఎక్కువ కొలతలు కొలిచి బిల్లులు మంజూరు చేసుకున్నట్లు అలాగే కూలీలకు డిమాండ్ ఇచ్చి రసీదు ఇవ్వకుండా బిల్లులు మంజూరు చేసుకున్నట్లు గుర్తించారు. కోట్లలో పనులు క్షేత్రస్థాయిలో మాత్రం పనులు నిల్ అని ఇంత అవినీతి చేస్తుంటే మండల అధికారులు ఏం చేస్తున్నట్లు అని పిడి రవికుమార్ అధికారుల ప్రశ్నించారు. అవినీతికి పాల్పడ్డ ఫీల్డ్ అసిస్టెంట్ ల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి చేసిన పనులను గుర్తించాలని అన్నారు. కొన్నిచోట్ల గ్రామసభలు నిర్వహించకుండానే సభలు నిర్వహించినట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వనజ, ఏపీఎం లలిత , ఏపీడీ మురజ్ టిఏలు నౌషాద్ , రేఖ, రామ్మూర్తి ,ఫీల్డ్ అసిస్టెంట్లు శకుంతల, రేఖ జ్యోతి, జీవ, నేతాజీ సుధాకర్ రాజేష్ సదా, మునిరత్నం ఆనంద్ రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగస్తీశ్వర స్వామి సేవలో ఎస్ వి సెట్ విద్యార్థులు

**పుంగనూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నెక్కుంది పంచాయతీ కొండపైన వెలసిన అగస్తీశ్వర స్వామి సన్నిధిలో బుధవారం జరిగిన తిరునాళ్లకు భక్తులు వేల సంఖ్యలో వచ్చారు . చిత్తూరుకు చెందిన ఎస్ వి సెట్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు దాదాపు 15 మంది సేవా భావంతో ద్విచక్ర వాహనాల పార్కింగ్, అన్నదానం, క్యూలైన్లు వద్దా భక్తులకు సేవలు అందించారు. వీరి సేవలను పలువురు భక్తులు అభినందనలు తెలిపారు .



# ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు

**పదోతరగతి పరీక్ష ఫలితాలలో మంచి ఫలితాలు రావాలి**
**మండల విద్యాశాఖ అధికారులు బాధ్యతగా పనిచేయాలి**
**పీఎం శ్రీ పథకం ద్వారా నిధులను మార్చి లోపు ఖర్చు పెట్టాలి.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**





**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి అని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ బాబు రాజేంద్రప్రసాద్, సర్వ శిక్ష అభియాన్ పిడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఒకే సామాజిక ఆర్థిక నేపథ్యం, ఒకే పాఠ్యసామగ్రి, ఒకే బోధనా విధానాలు ఉన్నప్పటికీ ఫలితాల్లో తేడాలు కనిపిస్తే దానికి ప్రధాన బాధ్యత హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులదేనని తెలిపారు. పనితీరు లేని హెడ్‌మాస్టర్లను అవసరమైతే మార్చేందుకు వెనుకాడబోమని, ఈ విషయంలో ప్రజలు, తల్లిదండ్రులు, సమాజం మద్దతుతోనే నిర్ణయాలు తీసుకుంటామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి ఫలితాలు తగ్గిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో క్రమశిక్షణ అత్యంత కీలకమని, క్రమశిక్షణ లోపిస్తే మొత్తం వ్యవస్థ వైఫల్యంగా మారుతుందని కలెక్టర్ హెచ్చరించారు. పనితీరు బలహీనంగా ఉన్న సుమారు 25 నుంచి 30 శాతం పాఠశాలలను ప్రత్యేకంగా గుర్తించి, నిరంతర పర్యవేక్షణ చేపడతామని తెలిపారు. ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకొని బాధ్యతారహిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అధిక గైర్హాజరు ఉన్న పాఠశాలలపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని, మండల స్థాయి అధికారులు--- ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఇతర శాఖల అధికారులు పాఠశాలలను సందర్శించి బోధన, హాజరు, ఫలితాలను పరిశీలించాలని ఆదేశించారు. అద్భుత ఫలితాలు ఆశించడం లేదని, కానీ కనీసం 5 నుంచి 10 శాతం మెరుగుదల తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాలలో ఎలాంటి పంచాయతీలు ఉండకూడదని తెలిపారు విద్యార్థుల బంగారు భవిష్యత్తులను తీర్చిదిద్దవలసిన బాధ్యత ఎంఈఓ లు, ఆయా పాఠశాల హెడ్మాస్టర్లు పైన ఉన్నదని తెలిపారు వీవశీ ప్రతి బుధవారం, శుక్రవారం పాఠశాలను సందర్శించి, విద్యార్థుల ఆరోగ్య విషయాలపై, వివిధ సబ్జెక్టులలో వెనకబడిన జ, డి గ్రేడ్ విద్యార్థులను పురోగతిలో ఉండే విధంగా పాఠశాల హెడ్మాస్టర్ తో చర్చించి మంచి ఫలితాలు సాధించే విధంగా మీరు కృషి చేయాలని ఆదేశించారు, తొమ్మిదో తరగతి నుంచి విద్యార్థులకు సైన్సు, గణితం, ఆంగ్లం, హిందీ భాషలపై ప్రత్యేక శిక్షణ ఇప్పించవలసిందిగా ఆదేశించారు. జిల్లాలో పీఎం శ్రీ పథకం అమలులో భాగంగా అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పన కొరకు మార్చి 31వ తేదీ లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఆర్ ఓ ప్లాంట్ ద్వారా నాణ్యమైన నీరును అందించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తానని. ఏ పాఠశాలలో నిరుపయోగంగా ఆర్ ఓ ఆర్ ప్లాంట్ సంబంధించి ఎంత అవసరమో నివేదికలు అందజేసినచో నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. సంబతిది ఎంఈఓ లు హెడ్మాస్టర్లు ప్రధాన బాధ్యత వహించాలని ఆదేశించారు. విద్యార్థులను ఒత్తిడి గురి చేయకుండా బాధ్యతగా పనిచేయాలని తెలిపారు, ప్రతి ఒక్క టీచరు పదో తరగతి విద్యార్థులను దత్తత తీసుకొని వారిని పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని ఆదేశించారు, తవణంపల్లి , వీకోట, బంగారు పాల్యం, నగిరి, యాదమర్రి, ఎస్ఆర్ పురం, జీడి నెల్లూరు , చిత్తూరు మున్సిపాలిటీ, రామ కుప్పం, ఎంఈఓల పనితీరును సమీక్షించారు, పాఠశాలలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఈఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కల్పించాలి - సిపిఐ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ముచ్చువోలు గ్రామ పంచాయతీలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువకులు మహిళలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా నివారించడానికి ఎర్రజెండాల పోరాట ఫలితంగా సాధించుకున్న చట్టాన్ని ఉపాధి కూలీలు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఉపాధి హామీ పని జరిగే చోట త్రాగునీరు మజ్జిగ మెడికల్ కిట్టు టెంట్లో ఏర్పాటు చేయాలన్నారు. వేసవికాలం ఆరంభం కావడంతో ఎండలు విపరీతంగా ఉండటంతో కూలీలుకు అదనం గా వేతనాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్. సువర్ణ. సుధా కుమారి. గిరిజ. సుభాషిని. మాధవి. ఉష. భూలోకం. నారాయణ. విజయ ఉపాధిహామీకూలీలు పాల్గొన్నారు.

## వెండుగాంపల్లి చెరువు సమీపంలో గుర్తు తెలియని మృతదేహం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం అర్బన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం, కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెండుగాంపల్లి చెరువు సమీప ప్రాంతంలో సుమారు 60 సంవత్సరాల వయస్సు కలిగిన ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. ప్రాథమికంగా మృతుడు అనారోగ్య సమస్యల కారణంగా మృతి చెందినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని, ఎవరికైనా మరణించిన వ్యక్తి గురించి సమాచారం ఉంటే కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## దుమ్ము,దూళి నుండి కాపాడండి



**పెళ్లకూరు మేజర్ న్యూస్:** దుమ్ము దూళి నుండి తక్షణమే మమ్మల్ని రక్షించాలని మండలంలోని పునబాక గ్రామ పంచాయతీ పరిధిలోని పీసిటీ కండ్రిగ గ్రామస్తులు అంటున్నారు. మండలంలోని పునబాక రెవిన్యూ రౌతు సూర మాల రెవిన్యూలో ఉన్న గ్రీన్ ప్యానెల్ కంపెనీకి కట్టిని అధిక సంఖ్యలో లారీలతో పీసీటి కండ్రిగ గ్రామం మీదుగా రవాణా చేస్తున్నారు. దీంతో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యి దుమ్ము దూళి వల్ల ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారు. లారిలను ఆపి నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ దుమ్ము దూళి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దుమ్ము వల్ల పచ్చనిచెట్ల ఆకులు పూర్తిగా రంగు మారిపోయి చెట్లు నాశనం ఐపోతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డును బాగు చేయాలని గ్రామస్తులు కోరారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్‌లు నిరసన





**చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్:** పని ఒత్తిడి తగ్గించాలని వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్ల చిన్నగొట్టిగల్లు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. వీఆర్వోలు మాట్లాడుతూ పెరుగుతున్న పని భారం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విఆర్వో సంఘం పిలుపు మేరకు భోజన విరామ సమయంలో తహసీల్దార్ కార్యాలయం, సచివాలయం వద్ద నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. సచివాలయ సర్వే పనులు, రెవెన్యూ శాఖకు సంబంధించిన పీజీఆర్ఎస్, రీ-సర్వే తదితర బాధ్యతలు ఒకేసారి అప్పగించడంతో ఉద్యోగస్తులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని తెలిపారు. ప్రభుత్వం తమ పరిస్థితిని పరిగణలోకి తీసుకొని పని భారం తగ్గించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ భాగ్యలక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు మునిరత్నం, రాధమ్మ, మస్తాన్ బాబు, చలపతి, మారుతి రావు, సాగర్, శివ, జయరాం రెడ్డి, విలేజ్ సర్వేయర్లు సాధిక్, అఖిల్ కుమార్, చక్రి, మని పాల్గొన్నారు.

## బీసీలకు ఆర్థిక భరోసా ఇచ్చిన ఏపీ బడ్జెట్

**తెలుగుదేశం నేతలు మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల సంక్షేమం, వారి ఆర్థిక స్వావలంబన సాధనే లక్ష్యంగా పని చేస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్. బిసిలకు ఆర్థిక భరోసా ఇచ్చేలా ఉందని వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు. ఆర్థిక సమర్థత, సుస్థిరతతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని హర్షం వ్యక్తం చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.3,32,205 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల కేశవ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక మంత్రి పైయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో బీసీ వర్గాలకు చేసిన కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ ?2025-26వ ఆర్థిక సంవత్సరంలో బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ. 47,000 కోట్లు కేటాయించగా, అదే 2026-27వ ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపు మరింత పెంచుతూ సుమారు రూ. 51,021 కోట్లు భారీగా నిధులను కేటాయించడం జరిగింది. ఈ బడ్జెట్ బీసీల సంక్షేమ చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక బడ్జెట్ అని కొనియాడారు. లిబీసీ సంక్షేమానికి రూ.51,021 కోట్లు బడ్జెట్‌లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిన కూటమి ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి రూ.51,021 కోట్లు కేటాయించిందని, అందులో ప్రత్యేకించి చేనేతలకు, నాయీ బ్రాహ్మణ సెలూన్‌లకు ఉచిత విద్యుత్తును ఇస్తోంది. మద్యం షాపుల్లో కల్లుగీత కార్మికులకు. మైనింగ్‌లో వడ్డెరలకు రిజర్వేషన్లను ఇస్తోంది. మత్స్యకార భరోసా, ఆటో డ్రైవర్ల సేవలో వంటి ఎన్నో పథకాలు బీసీల కోసం అమలు చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటయ్యే ఎంఎస్ఎంఈ పార్కుల్లో అధిక భాగం బీసీ వర్గాల వారికి అవకాశం ఇస్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యారంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారని, వాటిల్లో ఒకటి లీప్ (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ) స్కూల్స్ నిర్మాణమని కొనియాడారు. దీనిని పైలట్ ప్రాజెక్టు కింద మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు జడ్పీహెచ్ స్కూలును లీప్‌స్కూల్‌గా తీర్చిదిద్దారు. భవిష్యత్తులో నియోజకవర్గానికి ఒక లీప్‌స్కూల్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పీఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం ఏ మణి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# సంపద సృష్టికి స్టార్టప్ పాత్ర కీలకం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** దేశ భవిష్యత్ రూపుదిద్దే శక్తివంతమైనవి స్టార్టప్ సంస్థలని, వాటి ద్వారా ఉపాధి, సంపద సృష్టి రంగాలలో కీలక పాత్ర పోషిస్తుందని పలువురు వక్తలు తెలిపారు. పద్మావతి మహిళా వర్సిటీ లోని ఎస్ఎస్ఐఐఈ టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ ఆధ్వర్యంలో మైటీ--జెనెసిస్ ప్రోగ్రామ్ కింద "ఐడియా టు ఐకాన్--స్టార్టప్ గ్రోత్ స్ట్రాటజీస్ (సిరీస్--3)" అనే సెమినార్‌ను సావేరి సెమినార్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది పైగా విద్యార్థులు, పరిశోధకులు అధ్యాపకులు, స్టార్టప్‌ల ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా మహిళా వర్సిటీ ఉపకులపతి ప్రొ.వి.ఉమ పాల్గొని నిపుణులను సత్కరించి, యువత మహిళా ఇన్నోవేటర్లలో వ్యాపారాత్మకతను పెంపొందించడానికి ఎస్ఎస్ఐఐఈ--టిబిఐ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఇందులో పరిశ్రమ నిపుణులు, ఇన్వెస్టర్లు, స్టార్టప్ నాయకులు పాల్గొని విలువైన సూచనలు అందించారు. రిజిస్టర్ ప్రొఫెసర్ ఆర్ ఉష మహిళా విశ్వవిద్యాలయం లోని వివిధ ఇన్నోవేషన్ కేంద్రాలు యువ పారిశ్రామికవేత్తలకు ముఖ్యమైన వేదికగా నిలుస్తున్నాయని తెలిపారు. న్యూహైట్ ఫార్మా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, డా. వెంకటేశ్వర్లు స్టార్టప్‌లు దేశ భవిష్యత్తుకు నాంది అన్నారు. తొలికాలంలో వచ్చే అపజయాలు విజయానికి పునాది రాళ్లుగా చూడాలని చెప్పారు. ఆయన నాలుగు రకాల ఇన్నోవేషన్ స్, ఆర్కిటెక్చరల్, రాడికల్, ఇన్‌క్రిమెంటల్ డిస్రప్టివ్ గురించి వివరించారు. చార్లెస్ అవినాష్, సీఈఓ, ఇన్వెస్ట్‌మెంట్ డైరెక్టర్, హైదరాబాదు ఏంజిల్స్-రత్నాకర్ సమవేదం స్టార్టప్‌లలో ఆర్థిక అవగాహన, ఫైనాన్షియల్ ప్లానింగ్ అత్యంత ముఖ్యమని తెలిపారు. సిఈఓ, ఎస్ఎస్ఐఐఈ--టిబిఐ, డా.జె.సూర్యకుమార్, యువ ఇన్నోవేటర్లు, స్టార్టప్ వ్యవస్థాపకులు స్పీకర్లతో ఇంటరాక్ట్ జరిపి అవగాహనను పొందారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గురవారెడ్డికి ఘన సన్మానం



**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గా నియమితులైన గురవారెడ్డిని సన్మానించారు. బుధవారం గురవారెడ్డి స్వగృహం నందు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల డైరెక్టర్ ఎన్ మురళీమోహన్ (చినబాబు) మిత్రులు కలిసి అభినందించారు. టిడిపిలో కష్టపడిన ప్రతి కార్యకర్త, నాయకులకు పార్టీ అధిష్టానం గుర్తించి పదవులు కట్టబెట్టడం హర్షణీయమన్నారు. గురవారెడ్డిని దుశ్శాలువ,గజ పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ గురవారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిటిసిలు పాలడుగు సురేష్, మురగయ్య, బీగాలు రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సంజీవిని హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

**- పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని సమన్వయ కమిటీ సమావేశంను పిఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సంజీవిని హెల్త్ స్క్రీనింగ్" కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని నిర్ణయించారు. టాటా సంస్థ సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు అందుబాటులోకి తీసుకువచ్చి, ఆరోగ్యంపై అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని డాక్టర్ సురేష్ బాబు సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజలకు ఈ సేవల గురించి తెలియజేయాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు.ప్రజలందరూ సంజీవిని హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమావేశం ద్వారా పిలుపునిచ్చారు.

## ఎంజీఎం స్కూల్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎగ్జిబిషన్



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** శ్రీకాళహస్తి ఎంజిఎం స్కూల్ లో ఆర్టిఫిషియల్ ఎక్సిబిషన్ తిరుపతి జిల్లా డివైఈవో మహేశ్వర్ శ్రీకాళహస్తి ఎంఈఓ బాలయ్య కార్యక్రమానికి హాజరై రిబ్బన్ కటింగ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాబోయే తరంలో ఎంతో ప్రాముఖ్యత ఉందని విద్యార్థిని, విద్యార్థులుకు రోబోలను ఎగ్జిబిట్ చేసి వాటి ద్వారా ఎక్కువ పని తక్కువ సమయంలో సులభతరం చేసే విధంగా మరియు సైనిక చర్యల్లో భాగంగా ఎటువంటి ప్రమాదం జరగకుండా రోబోల ద్వారా యుద్ధంలో పాల్గొనే విధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాబోయే తరాల్లో సైనికుల ప్రాణాన్ని కాపాడేందుకు నిర్మూలిస్తుందని ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా డివైఓ మహేశ్వర్, శ్రీకాళహస్తి ఎంఈఓ బాలయ్య తదితరులు అతిథులుగా వచ్చి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రాంలో పాల్గొని సక్సెస్ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులు ఇంకెన్నో ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ ద్వారా వైద్య రంగంలో, విద్యా రంగం లో మరియు ఆర్మీ వ్యవస్థలో సులభతరం చేసే ముఖ్యంగా వ్యవహరిస్తుందని అంతేకా కుండా మానవుని మేధస్సుతో చేసే పనులే కాకుండా మానవుల శ్రమ కూడా చేసే విధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాబోయే తరంలో వస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, తిరుపతి జిల్లా డివైఓ మహేశ్వర్ శ్రీకాళహస్తి ఎంఈఓ బాలయ్య మరియు ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలపై అత్యాచారాలు, దాడులు నశించాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అమాయకులైన చిన్నారులపై దాడులు నశించాలని సిటిజన్ హెల్పర్ యూనియన్ సంఘం నాయకులు శ్రీకాళహస్తిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి ఆపై నీటి డ్రమ్ములో ముంచి హత్య చేసిన కిరాతకుడిని కఠినంగా శిక్షించాలని సంస్త సభ్యులు మహిళలు పాల్గొని మానవహారం నిర్వహించి బాలిక తల్లికి సంఘీభావం తెలిపారు. మహిళలను గౌరవించే సమాజం నెలకొనాలని మహిళలకు పూర్తిగా రక్షణ ఉండాలని పలువురు మహిళలు ఈ సందర్భంగా నినాదాలు చేశారు సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మదనపల్లిలో జరిగిన ఏడేళ్ల చిన్నారి పై గంజాయి సేవించిన మృగాడు ఎదురింటిలో నివాసముండే బాలికను చాక్లెట్ ఇస్తానని చెప్పి వాడి ఇంటిలోకి తీసుకెళ్లి అమానుషంగా అత్యాచారం చేసి నీటి డ్రాముల్లో ముంచి కిరాతకఃంగా హత్య చేసిన మానవ రూపంలో ఉన్న మృగం అటువంటి మృగాలు పట్ల ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలను పెంచేటప్పుడు ముఖ్యంగా మగ పిల్లలకు మహిళలను గౌరవించాలని పరాయి మహిళలకు తల్లి గా చెల్లి గా అక్కగా భావించే సంస్కారము నేర్పించాలి ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ కుమార్. సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు ఎంజి బాలాజీ. సంస్థ సభ్యులు కోలా సంగీతారావు. అనిల్ కుమార్. ముని చంద్ర నాయుడు. చంద్రారెడ్డి. వరలక్ష్మి. చైతన్య. మల్లికార్జున్ యాదవ్. నందిని. సుభద్ర. పుష్పవల్లి తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మసముద్రం పీహెచ్‌సీకి ఆధునిక హంగులు



పరికరాలను బహూకరిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు

**గుడిపాల, మేజర్ న్యూస్:** బొమ్మసముద్రం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునికీకరించి అభివృద్ధి చేయడంతో గ్రామీణులకు నాణ్యమైన వైద్య సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయి. పాన్ ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్, అవేరా గ్రూప్ కలిసి ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. దీని ద్వారా పీహెచ్‌సీలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు అవసరమైన ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశారు. ఈ అభివృద్ధి పనుల్లో రోగుల కోసం సౌకర్యవంతమైన వేచిచూడే ప్రదేశం, చికిత్స గదుల సరికొత్త సదుపాయాలు, శుభ్రతా ప్రమాణాల పెంపు, అవసరమైన వైద్య పరికరాల అప్‌గ్రేడ్ వంటి చర్యలు చేపట్టారు. దీంతో సాధారణ రోగులు, గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు వంటి వారికి ప్రాథమిక వైద్యం మరింత సులభంగా అందే పరిస్థితి ఏర్పడింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ పీహెచ్‌సీ సేవలతో లబ్ధి పొందనున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ పి. సురేష్‌బాబు, ఎస్‌బీఐ ప్రాంతీయ వ్యాపార కార్యాలయం చిత్తూరు ప్రతినిధులు, స్థానిక బ్రాంచ్ మేనేజర్ పీవీఎన్ఎస్ రామచంద్రరావు, పీహెచ్‌సీ వైద్యాధికారి డా. డి. స్నిగ్ధ రష్మిత, పీహెచ్‌సీ సిబ్బంది, అవేర్ గ్రూప్ సిబ్బంది పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల బలోపేతమే లక్ష్యంగా ఇలాంటి సిఎస్ఆర్ కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణులకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పీహెచ్‌సీ అభివృద్ధితో సమయానుకూల చికిత్స అందడంతో పాటు దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎస్‌బీఐ అమరావతి సర్కిల్‌కు, అవేర్ గ్రూప్‌కు గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌తో జి.రామచంద్రారెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో శ్రీకాళహస్తి వైసీపీ నేత రామ్ చంద్రారెడ్డి తన కుమార్తె వివాహానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండవరం రామచంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులు కలిసి పెళ్లి కార్డు ఇవ్వడం జరిగింది.





## శ్రీకాళహస్తి మన గ్రోమోర్‌లో భూఔషధ సంబరాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మన గ్రో మోర్ సెంటర్‌లో గ్రో మోర్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. భూ ఔషధ ఎరువులు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మన గ్రోమోర్ సెంటర్లో రైతులకు అందిస్తున్న ఎరువులు, పురుగు మందులు గురించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో రైతులను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ రఘువీరారెడ్డి, నాగభూషణ్ రెడ్డి. శ్రీకాళహస్తి మేనేజర్ సాల పక్షి బాబు, ఏ ఎం ఎం రమేష్. ఆర్ ఎ సి హరి, ఫీల్డ్ ఆఫీసర్ ముని బాబు ముని రాజా వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో తెలంగాణ బిజెపి ఎంపీ లక్ష్మణ్

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బిజెపి ఎంపీ లక్ష్మణ్ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో స్వామివారి సేవలో



లక్ష్మణ్ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం లడ్డు ప్రసాదాలు శ్రేష్టంగా ఉన్నాయి. గతంలో కల్తీ జరిగిన విషయం నిరూపితమైనది ఆయన అన్నారు .తిరుమల పవిత్రతను కాపాడుతున్న బాధ్యత అందరి పైన ఉందని తప్పిదాలు పునరావృతం కాకుండా టీటీడీ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోడీ దేశహిత కార్యక్రమాలు సఫలం కావాలని శ్రీవారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అన్నదానానికి విరాళం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు నాగేశ్వర్ రెడ్డి, సీనియర్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, శ్రీకాళహస్తి వారు శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవస్థానంనకు రూ. 1,00,000 దేవస్థానం కార్యనిర్వా హణాధికారి టి.బాపి రెడ్డికి విరాళంగా అందజేశారు.



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### సింగల్ విండో చైర్మన్ పామూరు శ్రీనివాసులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని సింగల్ విండో చైర్మన్ పామూరు శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెనుమూరులో ని సింగల్ విండో కార్యాలయంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పెనుమూరు సింగల్ విండో కార్యాలయానికి 20 కింటాను వరకు యూరియా అందిందని ముందస్తుగా టోకెన్లు జారీ చేసి రైతులకు యూరియా అందజేస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఉందని ప్రతిపక్షాలు అబద్ధపు ప్రకటనలు ఇస్తున్న కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడ యూరియా కొరత లేకుండా రైతులకు సకాలంలో యూరియా అందించేందుకు కూటమి ప్రభుత్వ అన్ని చర్యలు చేపట్టిందన్నారు. అదేవిధంగా యూరియా కొనుగోలు చేసుకునే రైతులు దసలవారీగా అందజేసే యూరియాను సకాలంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో ప్రైవేట్ డీలర్లు యూరియా కొనుగోలుపై అదనపు ఎరువులను



అంటగడుతున్న పనులు మానుకొని ప్రభుత్వ అందజేస్తున్న యూరియాను సకాలంలో రైతులకు అందజేయాలన్నారు. డీలర్లు పంపిణీ చేసే యూరియాను స్థానిక వ్యవసాయ అధికారులు పరిశీలించి రైతులకు సకాలంలో అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ. యూత్ ప్రెసిడెంట్ గురు ప్రసాద్. సీఈవో మురుగన్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు

### థింక్ గ్యాస్ యాజమాన్యం హెచ్చరిక

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పరిధిలోని మేనకూరు, కోనేటిరాజుపాలెం వద్ద ముందస్తు సమాచారం లేకుండా జరిపిన తవ్వకాల వల్ల గ్యాస్ పైప్‌లైన్ దెబ్బతిన్న ఘటనపై 'థింక్ గ్యాస్' (గతంలో ఏజీపీ ప్రథమ్) యాజమాన్యం తీవ్రంగా స్పందించింది. బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కంపెనీ ఒక ప్రకటనలో హెచ్చరించింది. నిర్లక్ష్యం వహించిన వారిపై ఫిర్యాదుమంగళవారం మధ్యాహ్నం ఇండస్ కాఫీ సమీపంలో విద్యుత్ పనుల కోసం జెసిబి తో తవ్వకాలు జరుపుతుండగా 125 మి.మీ. పరిమాణం గల గ్యాస్ పైప్‌లైన్ ధ్వంసమైంది. ఈ ఘటన ఏపీఐఐసీ సంబంధిత కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లే జరిగిందని యాజమాన్యం పేర్కొంది. పైప్‌లైన్ మార్గంలో స్పష్టమైన సూచికలు ఉన్నప్పటికీ, తమకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తవ్వకాలు జరపడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.భారీ జరిమానా మరియు జైలు శిక్ష సహజ వాయువు పైప్‌లైన్ భద్రతను ఉల్లంఘించడం తీవ్రమైన నేరమని కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఐపీసీ సెక్షన్లు 285 మరియు 336 ప్రకారం, గ్యాస్ పైప్‌లైన్లకు నష్టం కలిగించే వ్యక్తులు లేదా సంస్థలకు 3 సంవత్సరాల వరకు జైలు శిక్షరూ. 25 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. తవ్వే ముందు సంప్రదించండి: 1800 2022 999 ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఎవరైనా లేదా ఏదైనా సంస్థ తవ్వకం పనులు ప్రారంభించాలనుకుంటే 'డయల్ బిఫోర్ యు డిగ్' (తవ్వే ముందు ఫోన్ చేయండి) విధానాన్ని పాటించాలని యాజమాన్యం కోరింది.

# 22 న తిరుపతిలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఈనెల 22వ తేదీన తిరుపతిలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో మైభారత్ తిరుపతి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన అధికారి ప్రదీప్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 సంవత్సరాలు నిండిన 29 సంవత్సరాలు లోపు కలిగిన ఆసక్తి కలిగిన క్రీడాకారులు క్రీడా పోటీలలో పాల్గొనేందుకు తమ జట్ల పేర్లను 9440397160 సెల్ నంబర్ కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని కోరారు. ఈ క్రీడా పోటీలు యూత్ హాస్టల్లో జరగనున్నాయని, పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజనంతోపాటు గెలుపొందిన జట్లకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుంది. అలాగే గెలుపొందిన విన్నర్స్ జట్టుకు 6000 రూపాయలు, రన్నర్స్ జెట్ కు నాలుగువేల రూపాయలు చొప్పున నగదు బహుమతులను అందజేయనున్నట్లు ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. 22వ తేదీ ఉదయం 9:00 కల్లా ఎంఆర్ పల్లి యూత్ హాస్టల్ లో చేరుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 9440397160 ఫోన్ చేసి తెలుసుకోగలరు.